17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
గురువారం | 14 డిసెంబరు 2023 | పేజీలు 12



## రాయదుర్గంలో శ్రీరామచంద్రుడి
# అక్షింతల ఊరేగింపు
### ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం టౌన్ న్యూస్ :

శ్రీరామ జన్మభూమి అయిన అయోధ్యలోని శ్రీరామచంద్రుడు అక్షింతలు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణానికి చేరుకున్నాయి. సాయంత్రం 4 గ.లకు కోర్టు పక్కన ఉన్న జమ్మి చెట్టు నుండి బళ్ళారి రోడ్డు నందు ఉన్న ఉక్కడి ఆంజనేయస్వామి దేవాలయం వరకు అశేష ప్రజానీకం మధ్య ఊరేగింపుగా తీసుకువెళ్లారు. ఈ ర్యాలీలో ప్రభుత్వ విప్, కాపు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఊరేగింపులో ప్రజలు కార్యక్రమంలో పాల్గొని ఆశీస్సులు పొందారు.




# అబ్బబ్బబ్బ.. ఏం తప్పించారు!!

అనంతపురం మేజర్ న్యూస్:

అనంతపురం నగరపాలక సంస్థలో కోవిడ్ సమయం నుండి మొన్నటి వరకు లెక్కకు మించి తప్పులు చేసి రూ. కోట్లు భోంచేశారు. ఆ తప్పులన్నింటినీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామ ప్రసాదం చేశాడా? రామ ప్రసాద్ ని చదరంగంలో పాచిక వలె వాడుకున్నారా? అన్నది కాసింత పక్కన పెడితే.. నగరపాలక లో ఏ ఇంజనీరు చేయనన్ని రూ, కోట్ల లావాదేవీలకు సంబంధించిన పనులను ఒక్క ఈ రామ ప్రసాద్ తోనే చేయించారు. నగర వీధుల్లో చల్లే బ్లీజింగ్ పౌడర్ మొదలు మొక్కలు, బళ్లారి రోడ్డులోని వర్టికల్ గార్డెన్, కార్మికులకు సంబంధించిన పనిముట్లు, కార్యాలయ నిర్వహణ ఖర్చులు, శానిటేషన్ సంబంధించిన వెహికల్ నిర్వహణ, పార్కుల నిర్వహణ, ఇలా ఒక్కటేంటి ప్రతిదీ రూ,కోట్ల సంబంధించిన పనులన్నీ కేవలం ఆ అధికారి ఒక్కరే చేశారు. ఏమి చేసినా ఎన్ని చేసినా నగరపాలక కార్యాలయానికి వస్తే మాత్రం ఆయన జోబిలో టీ తాగేందుకు కూడా రూ,పది రూపాయలు కూడా ఉండదన్నది ఇక్కడి కొందరి సిబ్బంది అభిప్రాయం. అయితే కమిషనర్ కు తెలియకుండా మేయర్‌కు తెలియకుండా రూ, 1.60కోట్లు కార్మికుల పనిముట్ల మాటున స్వాహా, గుత్తి రోడ్డు డంపింగ్ యార్డ్ లో లెగిసి వేస్ట్ తీసినట్లుగా 04

### రూ.కోట్ల అవినీతిలో వాటాలు ఎవరెవరికి?

- ఎంపీ మాట బేఖాతర్ మరోచోట జాయినింగ్‌కు మార్గం సుగమం
- నేటికీ నిద్రమత్తులో విజిలెన్స్, సిఐడి, ఏసీబీ
- ఇది డిఈ రామ" ప్రసాదం లీలలు





# మట్కా జోలికిపోతే
# చర్యలు తప్పవని హెచ్చరించండి

### జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాలు జారీ



అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :

జిల్లాలో మట్కారాయుళ్లపై గట్టి నిఘా వేసి మట్కా జోలికెళితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వారికి హెచ్చరించాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో జిల్లా వ్యాప్తంగా పోలీసులు ప్రత్యేక నిఘా వేశారు. మట్కాతో సంబంధాలు ఇదివరకే కొనసాగించిన వారిని ఆయా పోలీసు స్టేషన్లకు పిలిపించి పోలీసులు ఈరోజు కౌన్సెలింగ్ చేపట్టారు. బుద్ధిగా జీవించాలని... చట్ట వ్యతిరేక కార్యకలాపా లకు పాల్పడితే చట్టం చూస్తూ ఊరుకోదని తెలియజేయా లన్నారు. కేవలం సెల్ ఫోన్ల ద్వారా నిర్వహిస్తున్నామనో... మాట్కా ఆడుతున్నామనో ... గోప్యంగా నిర్వహించే తంతు పోలీసులకు తెలీదని అనుకుంటే పొరబాటేనని, పటిష్ట నిఘా కొనసాగుతుందనే విషయాన్ని చెప్పాలన్నారు. అత్యాశ చూపి మిగతా 02

# యథేచ్ఛగా వంకపోరం భూమి ఆక్రమణ

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :

జిల్లాలోని కూడేరు మండలం గొటుకూరు పరిసర ప్రాంతాల్లో భూముల ధరలు భారీగా పెరగడంతో సాగులో లేని వంకపోరం భూమిని ఆక్రమించి చదును చేసి ఆ భూమికి సాగు పర్మిషన్ తెచ్చుకుని అమ్ముకునేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారు.

**వివరాల్లోకి వెళ్లితే**

గొటుకూరు గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డుకు సమీపంలో చిన్న చెక్ డ్యామ్‌కు దగ్గర సర్వే నెం.44లో వంకపోరం భూమి ఉంది. అందులో కొంత భూమిని అదే గ్రామానికి చెంది దళిత నిరుపేద రైతు పంట కాలువలకు నీరు వచ్చినప్పుడు వరిపంట వేసుకుని సాగు చేసుకునేవాడు. మిగిలిన సమయం ఆ భూమి బీడుగా ఉండేది. అతని భూమిని అనుకుని మరి కొంత వంకపోరం భూమి సాగుకు అనుకూలంగా లేదు. అక్కడ రాళ్ళు,,భూమి హెచ్చుతగ్గులుగా ఉంది. ప్రస్తుతం ఈ పరిసర ప్రాంతాల్లో భూములు రెక్కలు రావడంతో ఎకరా రూ. 80 లక్షల నుంచి కోటి రూపాయిలు వరకు పలుకుతుంది. దీంతో కొందరు ఆ వంకపోరం భూమిని అక్రమించేందుకు దళిత రైతు సాగు చేసుకుంటున్నా భూమికి సాగు పర్మిషన్ లేదా పట్టాను అధికారులతో

- సాగులో లేని దాదాపు 30 నుంచి 50 సెంట్ల భూమిని జెసిబితో చదును
- ఆ ప్రాంతంలో ఎకరా రూ.80 లక్షల నుంచి రూ.కోటి పలుకుతున్న ధర
- సాగు పర్మిషన్ తెచ్చుకుని అమ్ముకునే యత్నం
- రెవిన్యూ అధికారులు స్పందించకపోతే భారీ నష్టం



కూడేరు మండలం గోటుకూరు గ్రామంలో సాగులో లేని వంకఫోరం భూమిని జెసిబి పెట్టి చదును చేసిన దృశ్యం

02 పేజీలో

04

## వైయస్సార్ కిట్లు
# ఉన్నట్టా.. లేనట్టా?
### ఐసిడిఎస్‌లో అవినీతి మాయాజాలం

ధర్మవరం మేజర్ న్యూస్

- గర్భిణీలు, బాలింతలకు మూడు నెలలుగా అందని పౌష్టికాహారం
- ఆశలు రేపి తిప్పుకుంటూ నిరాశకు గురి చేస్తున్న ప్రబుద్ధులు
- శాపనార్థాలు తప్ప చేసేదేమీ లేక నిట్టూర్పులు



కిట్ల సరఫరాలో ఏజెన్సీల మధ్య విభేదాలే కారణమా?



## నేరాల నియంత్రణలో
## పోలీసులు సమర్థవంతంగా
# పనిచేయాలి

- బాధితులకు అండగా ఉండాలి
- కీలక కేసులలో పురోగతి సాధించాలి
- గ్రామాలకు వెళ్ళండి.. ప్రజలతో మమేకం కండి
- మహిళా పోలీసులకు దిశా నిర్దేశం
- పోలీస్ శాఖలో నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించను

### జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి

నల్లమాడ,మేజర్ న్యూస్ :

నేరాల నియంత్రణలో పోలీసులు సమర్ధవం తంగా పనిచేయాలని అదేవిధంగా బాధితు లకు సత్వరమే న్యాయం చేస్తూ వారికి అండగా నిలవాలని, కీలక కేసులలో పురోగతి సాధించి పోలీస్ శాఖపై నమ్మకం కలిగే విధంగా ఉండాలి మిగతా 3లో

## అంగరంగ వైభవంగా జ్యోతుల మహోత్సవం



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలో మంగళవారం నుంచి తొగట వీర క్షత్రియ సంఘం వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జ్యోతుల మహోత్సవ కార్యక్రమం సాగింది. బుధవారం తెల్లవారుజాము నుంచి దేవర ఇంటిలో అమ్మవారి ప్రతిమను ముగ్గుతో వేసి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. అనంతరం అమ్మవారి పల్లకి మోస్తూ భక్తులకు పురవీధుల గుండా దర్శనమిచ్చారు. భక్తులు చౌడేశ్వరి అమ్మవారికి పల పుష్పం సమర్పించి భక్తులు చాటారు అనంతరం పిండితో చేసిన 21జ్యోతులను తలపై ఉంచుకుంటూ అమ్మవారి పాటలు ఆలపించారు. చేసుకుంటూ చౌడేశ్వరి గుడి వరకు జ్యోతులు తలపై ఉంచుకొని ఒక బండి చక్రంపై నిలబడి నృత్యం చేస్తున్న దృశ్యాన్ని భక్తులు ఆసక్తిగా తిలకించారు.

## తపాలా, అంగన్వాడి కార్మికుల నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపిన టిడిపి



యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మండల కేంద్రంలోని అంగన్వాడి, తపాలా శాఖ కార్మికులకు రెండు రోజులుగా నిరవధిక సమ్మె న్యాయబద్యమైందని వారికి మద్దతుగా బుధవారం టిడిపి నాయకులు మద్దతు పలికారు. వారి న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాలని బాధ్యత ఎంతైనా ప్రభుత్వానికి ఉందని టిడిపి నాయకులు మాజీ ఎంపీపీ రంగయ్య తెలిపారు. కష్టపడే వారికి వైసిపి ప్రభుత్వం లో అన్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రంగయ్య, గోపాల్ నాయుడు, బాబు, తాండ్ర విక్రమ్ రాజు శ్రీనివాసులు అంజి పాల్గొన్నారు.

## నిరవధిక సమ్మె చేపట్టిన అంగన్వాడి వర్కర్స్‌కు తెదేపా నాయకుల మద్దతు

**అనంతపురం, మేజర్ న్యూస్** : ఎన్నికల్లో సమయంలో ఇచ్చిన హామీని లేవచిపోకుండా మాపై కక్ష సాధింపు చేస్తున్నారని అంగన్వాడి వర్కర్లు గుంతకల్లు నియోజకవర్గం పామిడి ఆర్టీసీ బస్టాండ్ పక్కన నిరవదిక నిర్వహించారు. తెదేపా నాయకులు మద్దతు ప్రకటించారు. అనంతరం తెదేపా నాయకులు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగస్తుల జీవితాలతో ఆడుకుంటూ ఆడింది ఆట, పాడింది పాటల వ్యవహరిస్తున్నారు. అంగన్వాడి వర్కర్లకు కనీసం కొన్ని నెలల నుండి జీతాలు ఇవ్వకుండా ప్రభుత్వం వారిపై లేనిపోని నిషేధాలు పెట్టి వారికి ప్రభుత్వం నుండి వచ్చే ఒక్క సంక్షేమ పథకం కూడా రాకుండా చేసిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి కనీసం గ్రామాలలో కూలి పనికి వెళితే వారికి పది రోజులకు ఒకసారి అయినా కూలి ఇవ్వాలి అంగన్వాడి వర్కర్లకు జీతాలు ఇవ్వకుండా ఉంటే వారు ఎలా బ్రతకాలని వైసిపి ప్రభుత్వాన్ని నిలదీశారు. కేవలం జగన్ రెడ్డి మాత్రం ప్రభుత్వ ధనాన్ని వృధా చేసి పనిచేసే వారికి జీతాలు ఇవ్వకుండా పొగడ్తల ముంచే దానికి డబ్బంతా వృధా చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా వారి డిమాండ్లు వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇదే ఒక నాయకులు రాజేష్ నాయక్, ఓబులేష్, వెంకటేష్, మురళి, హమాలీ, గోపాల్, తెదేపా నాయకులు పాల్గొన్నారు.



## మట్కా జోలికిపోతే చర్యలు తప్పవని హెచ్చరించండి

మొదటి పేజీ తరువాయి

అమాయక ప్రజల జీవితాలతో చెలగాటమాడకూడదన్నారు. రూపాయికి రూ.80 లేదా రూ. 90 ఇస్తామని నమ్మబలుకుతూ మట్కా ఊబిలోకి దింపి ప్రజల జీవితాలను నాశనం చేయాలని చూస్తే చట్టం రుచి చూడక తప్పదన్నారు. జిల్లాలో ఎక్కడైనా మట్కా నిర్వహిస్తుంటే తన ఫోన్ నంబర్ 9440796800 కు సమాచారం అందించాలన్నారు. పంపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని... ఇదే సమయంలో మట్కాపై తక్షణమే చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## తరుచూ రోడ్డు ప్రమాదాలకు కారణమైన సమస్యను పరిష్కరించిన కూడేరు పోలీసులు

- జేసిబి ద్వారా ఆ నీటిని మళ్లించి రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరుగకుండా చర్యలు
- కూడేరు ఎస్సై సత్యనారాయణ, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ



**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** కూడేరు మండలం జల్లిపల్లి సమీపంలోని అనంతపురం- ఉరవకొండ రహదారిపై తరుచూ రోడ్డు ప్రమాదాలకు కారణమైన సమస్యను కూడేరు పోలీసులు ఈరోజు పరిష్కరించారు. పైపు లీకేజీతో రహదారిపై నీరు నిల్వడం వల్ల తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. కూడేరు ఎస్సై సత్యనారాయణ జేసిబి ద్వారా ఆ నీటిని రహదారిపైకి రాకుండా మళ్లించేలా చర్యలు తీసుకున్నారు. జల్లిపల్లి- ఉదిరిపికొండ మధ్య ఉన్న ఆ ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలకు కారణమైన సమస్యను పరిష్కరించిన కూడేరు ఎస్సై సత్యనారాయణ, సిబ్బందిని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ అభినందించారు.

### ఉరవకొండ నియోజకవర్గంలో

## తాగునీటి సమస్యను వెంటనే తీర్చండి

**పెండింగులో పైపులైన్ నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించండి**

**జలజీవన్ పనులు వేగవంతం చేయండి**

**ఆర్డబ్ల్యూఎస్ శాఖ చీఫ్ ఇంజనీర్ గాయత్రిని కోరిన వైస్సార్సీపీ నేత బసవరాజు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో తీవ్ర త్రాగునీటి సమస్య నెలకొందని వెంటనే పరిష్కరించాలని ఆర్డబ్ల్యూఎస్ శాఖ చీఫ్ ఇంజనీర్ గాయత్రిని వైస్సార్సీపీ పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు మీనుగా బసవరాజు కోరారు. ఉరవకొండ నియోజకవర్గంలో ఆర్డబ్ల్యూఎస్ రాష్ట్ర చీఫ్ ఇంజనీర్ గాయత్రి దేవి బుధవారం పెన్నహోబిలం, కౌకుంట్ల, రాకెట్ల తాండా గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు వైస్సార్సీపీ నేత బసవరాజు ఆమెను కలిశారు. పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా ఉరవకొండ త్రాగునీటి సమస్య తీర్చడానికి ఉదిరిపికొండ నుంచి ఉరవకొండకు ప్రత్యేక పైపులైన్ మంజూరు అయ్యిందన్నారు. టెండర్లు కూడా పూర్తి కాగా సదరు కాంట్రాక్టర్ పైపులైను నిర్మాణం చేపట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని పిర్యాదు చేశారు. దాన్ని రద్దు చేసి రీ టెండర్లు పిలిచి వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. అదేవిదంగా నింబగల్లు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నుంచి ఉరవకొండకు నిర్మించ తలపెట్టిన అదనపు పైపులైను పనులకు వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరారు. పట్టణంతో పాటు నియోజకవర్గంలో జలజీవన్ పనులు నత్త నడకన సాగుతున్నాయని వెంటనే దాన్ని వేగవంతం చేయాలన్నారు. అదే కాకుండా ప్రస్తుతం ఉరవకొండ పట్టణానికి శ్రీరామిరెడ్డి పథకం ద్వారా సరఫరా అవుతున్న నీరు సక్రమంగా రావడం లేదని రావాల్సిన దాని కంటే తక్కువ నీటిని అందిస్తున్నారని ఆ సమస్య ను పరిష్కరించాలన్నారు. ఇంకా బల్లనగుడ్డం నుంచి హావలిగికి మంజూరైన పైపులైన్ పనులకు వెంటనే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని చీఫ్ ఇంజనీర్ కు విన్నవించారు. ఆ మేరకు వినతిపత్రం అందజేశారు. చీఫ్ ఇంజనీర్ వెంట ఎస్ఈ సుభాన్ బాషా, ఈఈ జవహర్, డిఈ అంజుమాన్ సప్రిన్, జెఈ ఫాతిమా, మెంటేనేన్స్ కాంట్రాక్టర్ మహనందరెడ్డి తదితరులు ఉన్నారు.

## అంగన్వాడి వర్కర్ల సమ్మెపై ముఖ్యమంత్రి స్పందించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్**



**రాయదుర్గం టౌన్ న్యూస్ :**

రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి వర్కర్లు చేస్తున్నటువంటి సమ్మె పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి చోరువ తీసుకొని వారి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వి రాంగోపాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం అంగన్వాడి వర్కర్లు చేస్తున్న సమ్మె రెండవ రోజు లో భాగంగా రాయదుర్గం పట్టణంలో అంగన్వాడి వర్కర్లు చేస్తున్న సమ్మెకు ఆయన సంఘీభావం తెలియజేస్తూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వి రాంభూపాల్ మాట్లాడుతూ, అంగన్వాడీ వర్కర్లు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె బాట పట్టడానికి ప్రధాన కారణం రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వివరించడమే అని అన్నారు. పాదయాత్ర సందర్భంగా జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు పట్ల అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మహిళా కార్మికులు రోడ్లపైకి వచ్చే విధంగా వ్యవహరిస్తుందని తెలిపారు. ఈ నాలుగున్నర సంవత్సర కాలంలో అనేకసార్లు మంత్రులు ఎమ్మెల్యేలు సిఎస్ లతో చర్చలు జరిపినప్పటికీ ఈ చర్చల్లో అంగన్వాడి వర్కర్ల సమస్యలపై స్పష్టమైన వైఖరిని , వారి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఒకవైపు అంగన్వాడి వర్కర్లు తమ సమస్యల పరిష్కారం చేయాలంటూ సమ్మె చేస్తుంటే మరోవైపు ప్రభుత్వం అధికారులతో బెదిరింపులకు పాల్పడటం సిగ్గుచేటని మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి అంగన్వాడి వర్కర్ల సమస్యలపై చొరవ తీసుకొని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని నేను పక్షంలో అంగన్వాడీ వర్కర్లు చేస్తున్న సమ్మెకు మద్దతుగా సిఐటియు అనుబంధ రంగాల కార్మికులను మరియు రాజకీయ పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి మల్లికార్జున, సిపిఎం నాయకులు మధు అంజి ఆంజనేయులు నాగరాజు రమేష్ శంకర్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు రాధమ్మ, ఉల్లిగమ్మ, రుద్రమ్మ మరియు రాయదుర్గం మండల అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

## యథేచ్ఛగా వంక పోరం భూమి ఆక్రమణ

మొదటి పేజీ తరువాయి

మాట్లాడి ఇప్పిస్తామని చెప్పి అతనిని మభ్యపెట్టి సాగులో లేని దాదాపు 30 నుంచి 50 సెంట్ల వంకపోరం భూవిని జెసిబి పెట్టి నాలుగైదు రోజులు క్రితం చదును చేసి అక్రమించారు. దళిత రైతు ఏళ్ల తరబడి ఎంత భూమిలో సాగు చేసుకుంటున్నాడో అంత వరకు సాగు చేసుకువచ్చు... సాగు పర్మిషన్ అనుమతులు కూడా తెచ్చుకోవచ్చు.. ఎవరికి అభ్యతరం లేదు. కాని చెక్‌డ్యామ్‌ను అనుకుని ఉన్న వంకఫోరం భూమిని ఆక్రమించి చదును చేస్తే వర్షాలు వచ్చినప్పుడు పక్కనే చెక్‌డ్యామ్ నుంచి వరదనీరు ప్రవహించి పక్కనఉన్న పట్టా భూములు ఉన్న రైతుల పొలాలు కూడా ముంపునకు గురయ్యే ప్రమాదముంది. వంకపోరం భూమిని ఆక్రమించుకోవడం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధం. భవిష్యత్తులో ఎప్పటికైనా అవసరమైతే గ్రామ, ప్రజల అవసరాలకు వినియోగించుకోవచ్చు. అలా కాకుండా ఆ దళిత రైతు ముసుగులో కొందరు వంకపోరం భూమిని అక్రమించుకుని సాగులో లేకున్నా ఉన్నట్లు పర్మిషన్ తెచ్చుకుని కోట్ల రూపాయిలకు విక్రయించుకుని సొమ్ము చేసుకుంటే ప్రభుత్వానికి నష్టం, గోటుకూరు గ్రామానికి,ప్రజలకు అన్యాయం జరుగుతుంది. జిల్లా ఉన్నతాధికారులు, కూడేరు మండల రెవిన్యూ అధికారులు వెంటనే అక్రమణ గురైన వంకపోరం భూమిని పరిశీలించి ఆ భూమిలో నేమ్‌బోర్డు ఏర్పాటు చేసి అక్రమణకు గురౌవ్వకుండా చూడాలని గోటుకూరు గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## భారీగా పట్టుబడిన అక్రమ మద్యం ధ్వంసం

గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ : స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో గుంతకల్లు పరిధిలో పట్టుబడిన నాటు సారాయి మరియు కర్ణాటక మద్యంను ఎన్ఫోర్స్మెంట్ సూపర్డెంట్ అనంతపూర్ వారి ఆదేశాల మేరకు ధ్వంసం చేయడమైనది. మొత్తం గుంతకల్లు సెబ్ పోలీస్ స్టేషన్ మరియు కసాపురం రూరల్ పోలీస్ స్టేషన్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ గుంతకల్ పరిధిలో పట్టుబడిన 55కేసులలో మద్యం ధ్వంసం చేయడమైనది. ధ్వంసం చేసిన మొత్తం మద్యం విలువ సుమారు రూ.1,80,000లు ఉంటుంది. ఈ కార్యక్రమంలో ఎఎస్‌పి సెబ్, అనంతపురం రామకృష్ణ, రూరల్ సిఐ గుంతకల్లు, రూరల్ ఎస్సై జిటిఎల్, సెబ్ ఎస్సై మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# అబ్బబ్బబ్బ.. ఏం తప్పించారు!!

మొదటి పేజీ తరువాయి

ఎలాంటి ఆధారాలు లేకుండా రూ. 10కోట్లు స్వాహా, ఇదే కాకుండా ఇష్టం వచ్చినట్లు అప్పుడప్పుడు బ్లీచింగ్ పౌడర్ తెచ్చినట్లుగా నామినేషన్ బిల్స్‌తో రూ.లక్షలు స్వాహా, కోవిడ్ సమయంలో నామినేషన్ మాటున ఒకే కాంట్రాక్టర్ కు రూ,కోటి రూపాయలకు పైగా బిల్లులు చేయించడం ఇలా ఒక్కటేంటి చెప్పుకుంటూ పోతే ప్రతిదీ అవినీతి.

### ఎంపీ మాట భేఖాతర్.. అవినీతిపరునికి మార్గం సుగమం

నగరపాలక సంస్థలో నిర్వహించిన గత కౌన్సిల్లో పలువురు కార్పొరేటర్లు డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య సైతం డిఈ రాంప్రసాద్ అవినీతిని నిలదీశారు, ఎండగట్టారు కూడా. అదే కౌన్సిల్ సమావేశానికి వచ్చిన అనంతపురం పార్లమెంట్ సభ్యుడు సైతం సభ్యుల ప్రశ్నలకు ఏకీభవిస్తూ పత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా కమిషనర్ కు మేయర్ కు తెలియకుండా డిఈ రాంప్రసాద్ అవినీతి చేసి ఉంటే విచారణ జరిపించి ఆయనను ప్రభుత్వానికి సరెండర్ కానీ సస్పెండ్ కానీ చేయమని సభలోనే కమిషనర్ కు ఆదేశించారు. అయితే ఆయన మాటకు విలువ లేదా అన్నట్లుగా ఎలాంటి చర్యలు తీసుకోకుండా, ఆ వచ్చిన అవినీతి ఆరోపణలపై కనీస విచారణకు కూడా ఆదేశించకుండా ఇక్కడి నుండి ఎవరినో కాపాడుకొనేందు కోసమే అన్నట్లుగా ఆధికారిని ఇక్కడినుండి రిలీవ్ చేయించారు అది కూడా ఎలాంటి చర్యలు లేకుండా. మళ్లీ నగరపాలక లోనే జీతం ఇచ్చేలా వేరే చోట పని చేసి. ఈ రామ ప్రసాదం కు ఎక్కడికి కావాలంటే అక్కడికి ఆర్డర్స్.. ఈ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామ" ప్రసాదం ఎందరికో ప్రియమైనవాడు అన్నట్లుగా స్పష్టంగా కనిపిస్తున్నది. ఎన్ని అవినీతి ఆరోపణలు వచ్చినా పాలకులు ఉన్నతాధికారులకు తెలియకుండా రూ. కోట్లలో బిల్లుల మాటున స్వాహాపర్యం కొనసాగినా ఈ అధికారికి పలానా చోటికి నన్ను వేయండని ఈ రాంప్రసాద్ పై అధికారులను ఎవరినీ అడగడట. వారే ఈయనపై అభిమానంతో ఆయనకు అనుకూలమైన చోటికి వేస్తారట. ఆయనను ప్రభుత్వానికి సరెండర్ చేయాల్సి ఉంది. అప్పుడే కొత్తవారికి అవకాశం ఉంటుంది. అలాకాకుండా ఆయనకు ఇక్కడే జీతం ఇస్తూ వేరేచోట అది కూడా ఇష్టం వచ్చినట్లు డిప్యుటేషన్ వేస్తూ మళ్ళీ ఇక్కడికే తెచ్చుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్న పలు అనుమానాలకు తావిస్తోంది. మళ్లీ ఇక్కడికి వచ్చేలా అది కూడా ఈయన ప్రభుత్వానికి సరెండర్ చేసిన వ్యక్తి కాదు. నగరపాలక లోనే జీతం తీసుకునేలా దగ్గర్లోనే డిప్యూటేషన్ పై అది కూడా ధర్మ"వరంలో పని చేసేందుకు మళ్లీ అవకాశం ఇచ్చారనీ సమాచారం. ఎక్కడికి కావాలంటే అక్కడికి పై ఉన్నత ఈఎన్సి,డిప్యూటీ ఈఎన్సీ, పబ్లిక్ హెల్త్ ఎస్సీ ( ఈయన ఇంటి పైన ఆయన బాడుగకు ఉండేది ) ఎందరో అధికారులు ప్రభుత్వానికి సరెండర్ అయినవారు, పలు చోట్ల విధులు నిర్వహించలేక సెలవులో ఉన్నవారు ఉన్నప్పటికీ వారందరిని కాకుండా కేవలం ఈ రామప్రసాద్ కు మాత్రమే ఇష్టం వచ్చినట్లుగా కావాల్సిన చోటికి డిప్యూటేషన్ ఆర్డర్ ఇస్తూ ఉండటం చూస్తే ఈయన ప్రసాదం ఏ స్థాయిలో పై అధికారులు అందరికీ అందిస్తున్నాడో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

### గుత్తిలో బెడిసి కొట్టినా మళ్ళీ ధర్మవరంకి...

వాస్తవానికి ఈ డిఈ కి ఏడాది కిందటే సాధారణ బదిలీ జరిగింది. అయితే అనధికారంగా నగరపాలకలోనే కొనసాగి లెక్కకు మించిన రూ.కోట్లు స్వాహాలకు పాల్పడ్డాడు. ఇది అవునో కాదో తెలియాలంటే దర్యాప్తు సంస్థలైన ఏసీబీ విజిలెన్స్ సిఐడి అధికారులు క్షుణ్ణంగా తనిఖీలు చేస్తే తప్ప అసలు విషయం బయటపడదు. ఏదేమైనా సాధారణ బదిలీలలో నగరపాలకలో ఇంజనీర్లుగా ఉన్న ఎందరో మారిపోయినా ఈ రామ ప్రసాదం మాత్రం ఇక్కడ చేయాల్సినవన్నీ చేసేసి తీరిగ్గా గుత్తికి డిప్యూటేషన్ పెట్టుకున్నారు. అయితే అక్కడి ఎమ్మెల్యే ఈ అధికారి పని తీరును ముందుగా గ్రహించి ముక్కుసూటిగా వద్దని చెప్పేశాడు, దీంతో చేసేదేమీ లేక మళ్లీ డిప్యూటేషన్ పై ధర్మవరంకు పెట్టుకున్నాడు. ఆ అధికారి ధర్మవరంకు డిప్యుటేషన్ పెట్టుకోవడమే ఆలస్యం ఆగమేఘాలపై ఆర్డర్స్ ఇచ్చేసినట్టు తెలిసింది. ఏదేమైనా గౌరవప్రదమైన పదవిలో ఉన్న ఒక పార్లమెంట్ సభ్యుడి మాటలను లెక్కచేయకుండా ఇక్కడ జరిగిన అవినీతిని కప్పిపుచ్చేలా రామప్రసాద్‌ను కావాల్సిన చోటికి బదిలీ చేస్తూ ఉండడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏదేమైనా దర్యాప్తు సంస్థలు నిశితంగా పరిశీలించి జరిగిన అవినీతిలో రూ.కోట్ల ప్రజాధనాన్ని రికవరీ చేయాలని పలువురు నగర ప్రముఖులు కోరుకుంటున్నారు.

# ఓటర్ల జాబితా సవరణలో లోపించిన పారదర్శకత

మాజీ మంత్రి కాలవ ఫిర్యాదు



రాయదుర్గం టౌన్ న్యూస్ : ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం పారదర్శకంగా జరగని కారణంగా అనేక లోపాలు చోటు చేసుకుంటున్నాయని మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. జాబితాలో తప్పులు, అవకతవకలపై బుధవారం ఆయన ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారిణికి ఫిర్యాదు చేశారు. అనంతరం విలేఖర్లతో మాట్లాడారు. అధికారుల లెక్కల ప్రకారం వివిధ ప్రాంతాల నుండి సుమారు పదిహేడు వేల మంది రాయదుర్గానికి ఓట్లు బదిలీ చేయించుకున్నారన్నారు. వారి వివరాలు పారదర్శకంగా లేకపోవడం అనేక అనుమానాలను కలిగిస్తోందన్నారు. ఓటర్ల జాబితా సవరణ పారదర్శకంగా, జవాబుదారితనంగా ఉండాలని ఆది నుండి తెలుగుదేశం పార్టీ బలంగా కోరుకుంటోందన్నారు. ప్రజాభిమానం కోల్పోయిన అధికార వైసిపి దొంగ ఓట్లను సృష్టించ డానికి తెలుగుదేశం సానుభూతిపరుల ఓట్లను తొలగించడానికి అనేక కుట్రలకు పాల్పడుతోందన్నారు. వైసిపి నాయకులు హైదరాబాద్, తాడేపల్లిల్లో ప్రత్యేకంగా కార్యాలయాలు ఏర్పాటు చేసుకొని దొంగ ఓట్లను చేర్చుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఇలాంటి దుశ్చర్యలు సగటు ఓటరు హక్కులను హరించివేస్తాయన్నారు. దొంగవోట్లు, నకిలీ ఓటర్ల వల్ల ప్రజా తీర్పు ప్రభావితమయ్యే ప్రమాదముంటుందన్నారు. ఎన్నికల్లో దొడ్డిదారిన గెలవడానికి వాలంటీర్లను, ఎఫ్.పి.షాప్ డీలర్ల కుటుంబ సభ్యులను బి.ఎల్.ఎ.లుగా వైసిపి నియమించిందన్నారు. వారు తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లను గుర్తించి ఫారం :7 ద్వారా తొలగించడానికి కుట్రలు చేస్తున్నారన్నారు. ఎమ్మార్వో స్థాయి అధికారులు కూడా నేడు నోటీసులు అందించి, మరుసటి రోజు హాజరు కావాలని వారికి నోటీసు:14 జారీ చేస్తున్నారన్నారు. ఎన్నికల నియమావళిని విధిగా అమలుచేయాల్సిన అధికారులు కొంతమంది విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారన్నారు. తొలగిస్తున్న, చేరుస్తున్న ఓటర్ల జాబితా వివరాలను అన్ని రాజకీయ పార్టీలకు పారదర్శకంగా ఇవ్వగలిగితేనే ఓటర్ల సవరణ జాబితాకు అర్థం, పరమార్థం ఉంటుందని కాలవ స్పష్టం చేశారు. ఫారం:06, 07,08 ఓటర్ల పూర్తి వివరాలు ఆయా రాజకీయ పార్టీలకు అందించడం ద్వారా క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయడంలో ఎన్నికల అధికారులకు సహకరించే అవకాశాన్ని కల్పించాలని కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్ కురుబ హనుమంతు, జిల్లా అధికార ప్రతినిధి పోరాళ్ల పురుషోత్తం, క్లస్టర్ ఇంఛార్జి పాటిల్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కిట్లు ఉన్నట్టా.. లేనట్టా?





ధర్మవరం మేజర్ న్యూస్ : గర్భిణీలు బాలింతలకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారంలోనూ కొందరు తమ అవినీతి మాయాజాలాన్ని ప్రదర్శిస్తున్నారు. పేదరికంలో ఉన్న బాలింతలు గర్భిణీలకు పుట్టబోయే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం అందించాలని మంచి ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం పౌష్టికాహారాన్ని అందిస్తోంది. ఈ పౌష్టికారమే కొందరి అధికార పార్టీ నేతల పాలిట కల్పతరువుగా మారుతోంది. వివిధ రకాల వస్తువులతో కూడిన పౌష్టికాహారానికి వైయస్సార్ కిట్లుగా నామకరణం చేశారు. ప్రతి నెల నాలుగు సార్లు గర్భిణీలకు వైయస్సార్ కిట్లు పంపిణీ చేయాల్సిన బాధ్యత ఐసిడిఎస్ ది . గత మూడు నెలలుగా కొందరి అవినీతి వల్ల గర్భిణీలు బాలింతలకు వైయస్సార్ కిట్లు అందని ద్రాక్ష పండులా మారుతోంది. ఈ లెక్కన ధర్మవరం పట్టణ మండల పరిధిలో దాదపు 500 మంది పైగా గర్భవతులు బాలింతలు అందాల్సిన లక్షలాది రూపాయల వైయస్సార్ కిట్లు (పౌష్టికాహారం) పక్కదారి పట్టడంతో ఆ పథకం నిర్వీర్యమై పోయే పరిస్థితి ఇక్కడ నెలకొంది. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే అధికార పార్టీకి చెందిన కొందరు నేతలు అర్హులు కందాల్సిన పౌష్టికాహారం దారి మళ్ళిస్తున్నారన్న విమర్శలు ఆ శాఖ నుంచి వ్యక్తం అవుతున్నాయి.

### పౌష్టికాహారం కింద ఏమేమి అందిస్తారంటే..

గర్భిణీలు బాలింతలు ఆరోగ్యవంతంగా ఉంటూ తమ పుట్టిన పుట్టబోయే బిడ్డలకు సంపూర్ణ ఆరోగ్యం అందించాలన్న సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పౌష్టికాహారాన్నిఅందిస్తోంది. ఈ పోస్టుకాహారాన్ని వైయస్సార్ కిట్లుగా నామకరణం చేశారు. ఇందులో ఒక కేజీ రాగి పిండి, ఒక కేజీ సద్దపిండి, ఒక ప్యాకెట్ బార్బీ, 250 గ్రాములు బెల్లం, 200 గ్రాములు ఖర్జూర, ఒక కేజీ అటుకులు, కలిపి కిట్టుగా తయారుచేసి అందజేస్తుంటారు. ఒక్కో కిట్టు విలువ 250 రూపాయలు దాకా చేస్తుందని అధికారులు పేర్కొంటున్నారు. వీటితో పాటు ఒక్కో బాలింత గర్భిణీకి నెలకు 25 గుడ్లు, 5 లీటర్ల పాలు అందజేస్తుంటారు. వీటిని బట్టి చూస్తే ఈ మూడు నెలల్లోనే రూ 15 లక్షల నుంచి 20 లక్షలు దాకా బ్లాక్ మార్కెట్లు తరలించి అక్రమార్జనకు ఒడిగడుతున్నట్లు తెలుస్తోంది.

### కోడిగుడ్డుపై ముద్రణ ఏమైనట్లో?

ఐసిడిఎస్ ద్వారా అంగన్వాడి లకు అందించే కోడిగుడ్లపై అంగన్వాడీ ముద్ర తో పాటు గుడ్డుపై కలర్లు కూడా వేసి పంపిణీ చేయాల్సిన బాధ్యత ఏజెన్సీలదే. అయితే తమ అక్రమార్చనకు ఎక్కడ ఇబ్బంది ఏర్పడుతుందోనన్న నేపంతో ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ ఇష్ట రాజ్యాంగా చేస్తూ భారీ ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా గుడ్డుపై కలర్ వేసి అందునా ఐసిడిఎస్ పేరున ముద్రించాల్సి ఉంటుంది. అందులోనూ ఒక వారం అందజేసే గుడ్డుపై ఒక్కో సింబల్ ముద్రించాల్సి వీటివల్ల అదనపు ఖర్చుతో పాటు బ్లాక్ మార్కెట్కు తర లించడానికి వీలుండదు అన్న దురాశతో వాటిని తిరోధకా లిచ్చి యధాలాపంగా అరకొర పంపిణీ చేసి మిగిలినవి రిటైల్ షాపులకు సరఫరా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఈ పౌష్టికాహారాన్ని అందించేందుకు ఏజెన్సీలను ఏర్పాటు చేయడంతో అక్కడే అసలైన అవినీతి చోటు చేసుకుంటుందన్న విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఏజెన్సీ అంతా అధికార పార్టీ చెందినవారు కావడంతో వారి దోపిడీకి అవినీతికి అంతులేకుండా పోతోంది.

### కిట్ల సరఫరాలో ఏజెన్సీల మధ్య విభేదాలు కారణమా..?

ధర్మవరం ఐసిడిఎస్ పరిధిలోని అంగన్వాడీలకు అందించే పౌష్టికాహార కిట్ల సరఫరాలో ఏజెన్సీల మధ్య నెలకొన్న విభేదాలు వల్ల బాలింతలు గర్భిణీలకు పోషకాహారం అందని పరిస్థితి ఇక్కడ నెలకొంటోంది. అధికార పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు ఏజెన్సీ కోసం పోటీ పడడం వల్ల సరఫరా నిలిచిపోయినట్లు ఐ సి డి ఎస్ వర్గాల ద్వారా తెలుస్తోంది. 13 వారాలుగా భాలింతలు గర్భిణీలకు అన్యాయం చేస్తూ వారి ఆరోగ్యలపై తీవ్ర ప్రభావం చూపేలా వ్యవహరిస్తున్నారు. ఏజెన్సీల మధ్య నెలకొన్న విభేదాల వల్ల పౌష్టికాహారానికి దూరమవుతున్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఈ పథకం కొందరు అవినీతి పరుల వల్ల నీరు గారే పరిస్థితి ఏర్పడుతోంది.

### అంగన్వాడి చిన్నారులకు తప్పని ఆకలి మంటలు..

బాలింతలు గర్భవతులకే కాదు అంగన్వాడి స్కూల్లో చదువుకుంటున్న చిన్నారులకు కూడా పౌష్టికాహారం అందని పరిస్థితి నెలకొంది. గత మూడు వారాలుగా చిన్నారులకు పౌష్టికాహారం దక్కక ఎదురుచూపులు తప్పడం లేదు. చిన్నారులకు పౌష్టికాహారం కింద మూడు కేజీల బియ్యం ఒక కేజీ పప్పు 1/2 కేజీ నూనె 25 కోడిగుడ్లు పాలు అందిస్తూ ఆ పిల్లల ఆరోగ్యానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. ఆ పిల్లలకు అందించాల్సిన పౌష్టికాహారాన్ని ఏజెన్సీలు పంపిణీ చేయకుండా వాటిని పక్కదారి పట్టించి భారీ ఎత్తున అవినీతికి పాల్పడుతుండడంతో అడిగే దిక్కే కరువయ్యారు. మూడు వారాలుగా పిల్లలకు పోషకాహారం అందక కడుపులు మాడ్చుకునే పరిస్థితి ధర్మవరం ఐసిడిఎస్ పరిధిలో నెలకొంటుంది. ఎవరైనా ఏజెన్సీలను ప్రశ్నిస్తే తమ ఉద్యోగాలు ఎక్కడ ఊడగోడతారు అన్న భయంతో వారు అందించిన అందించకపోయిన ఏమి మాట్లాడలేని పరిస్థితి ధర్మవరం ఐసిడిఎస్ లో నెలకొంటోంది. గర్భవతులు బాలింతలు చిన్నారుల సొమ్ము కాజేసే వ్యక్తులు బాగుపడరని పలువురు శాపనార్థాలు పెట్టడం తప్ప ఏమి చేయలేని పరిస్థితి ఇక్కడ నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సకాలంలో ఆయా సెంటర్లకు అందజేయాల్సిన పౌష్టికాహారాన్ని అందజేయాలని పలువురు తల్లిదండ్రులు కోరుతున్నారు.

# సమస్యలు పరిష్కరించకపోతే పోరాటం ఉధృతం - ఎన్ఎంయూ



రాయదుర్గం టౌన్ మేజర్ న్యూస్: రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా రాయదుర్గం ఆర్టీసి డిపో వద్ద ఎన్ఎంయూ నాయకులు బుధవారం ఉదయం 5 గంటల మొదటి సర్వీసు నుండి ఎర్ర బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై ధర్నా నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ ఆర్టీసి కార్మికుల సమస్యలు పరిష్కారం కానీ ఎడల మలిదశ ఉద్యమానికి సిద్ధంగా ఉండా లని ఉద్యోగులకు తెలియజేసి ఉన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసిస్టెంట్ సెక్రటరీ ఎస్. నాగరాజు, డిపో అధ్యక్ష, కార్యదర్శులు . తిప్పేస్వామి, జిలాన్, గ్యారేజ్ అధ్యక్ష, కార్యదర్శులు దూద్ పేరా, సతీష్ కుమార్, సిసిఎస్ డెలిగేట్ ఈ. నాగరాజు, సీనియర్ నాయకులు ఎస్ఎంకె నాయక్, బి .ఎర్రి స్వామి, మాలిక్ భాష, బాలాజీ నాయక్, తిమ్మరాజు, చిన్న మల్లప్ప, ప్రసాద్, చంద్రశేఖర్, సత్తార్ ఖాన్, వన్నూరు స్వామి, ప్రకాష్, ఈ. రామాంజనేయులు, ఓబులేసు, సూరిబాబు, రమణయ్య, వన్నూరు స్వామి తదితర 50 మంది ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంజనేయ స్వామిపూజ



**తాడిపత్రి మేజర్ న్యూస్:** గురుస్వామి ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి పూజ మంగళవారం ఘనంగా జరిగింది. తాడిపత్రి రూరల్ పరిధిలో అక్క నపల్లి గ్రామానికి చెందిన రామాంజినేయలు నిర్వహించిన ఆంజనేయ స్వామి పూజకి ఆంజనేయ స్వాములు, భవాని స్వాములు, శివ స్వాములు, అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తిశ్రద్ధల తో అంజనేయ స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు.ఆంజనేయ స్వామిని స్మరిస్తూ భజన కీర్తనలతో పూజ అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థిని ఎంపిక



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణ సమీపంలోని ఎర్రదొడ్డి గంగమ్మ మోరి వద్దనున్న హరీష్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న స్ఫూర్తి రాయల్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ (జావెలిన్ త్రో) పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ యం. యస్. కిరణ్ బుధవారం తెలిపారు. ఇటీవల అనంతపురంలో జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-17 అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిం చారు. ఇందులో భాగంగా స్ఫూర్తి రాయల్ జావెలిన్ త్రోలో రెండవ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. నేడు నరసరావుపేటలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ఈ క్రీడారిణి పాల్గొంటున్నట్లు తెలిపారు. స్ఫూర్తికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యా యులు ఖాదర్ వలి, ప్రసన్న కుమారులను ప్రిన్సిపాల్ అభినం దించారు. తమ పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించడం సంతోషదాయకమన్నారు. క్రీడాకారిణికి ఉపాధ్యాయులు, సిబ్బంది, తోటి విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# ఎన్ఆర్ఐ కళాశాల విద్యార్థికి
## క్లాట్ పరీక్షలో జాతీయ స్థాయి ర్యాంక్..

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం పట్టణంలోని ఆదిమూర్తి నగర్‌లోని ఎన్నారై జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న గౌని కృష్ణ చైతన్య రెడ్డి నేషనల్ లా యూనివర్సిటీల (ఎన్ ఎల్ యూ),క్లాట్ (కామన్ లా అడ్మిషన్ టెస్ట్ ) లో లక్ష యాభై వేళ మందికి పైగా పోటీ పడిన ఈ పరీక్షలో జాతీయ స్థాయి జనరల్ కేటగిరి లో 3639వ ర్యాంకు,జాతీయ స్థాయి ఓబీసీ కేటగిరీలో 465వ ర్యాంకు సాధించారని కళాశాల ఛైర్మన్ వెన్నపూస విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. బుధవారం ఎన్ఆర్ఐ కళాశాలలో విద్యార్థి గౌని కృష్ణచైతన్యరెడ్డిని ఛైర్మన్ వెన్నపూస విశ్వనాథ్ రెడ్డి అభినందించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అంకితభావం, క్రమశిక్షణ తో శక్తివంచన లేకుండా కృషి చేస్తే వారు సాధించలేనిది ఏది ఉండదని అన్నారు. కృష్ణచైతన్య రెడ్డి తండ్రి గౌని నాగన్న అనంతపురం పట్టణంలో సీనియర్ న్యాయవాది, తల్లి సరోజ గృహిణి. విద్యార్థి , తండ్రిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్చము ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎండి చంటి రెడ్డి,ప్రిన్సిపాళు ,వైస్ ప్రిన్సిపాళ్లు,అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



# తారురోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే..



కదిరి, మేజర్ న్యూస్ : నంబులపూలకుంట మండలంలోని ఆర్కే రోడ్డు నుండి పల్లెనా యనివారిపల్లి వయా మండెంవారిపల్లి వరకు రూ. 135 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన తారు రోడ్డు ను కదిరి శాసనసభ్యులు డాక్టర్ పి వి సిద్దా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత గత 30 సంవత్సరాలలో ఎన్నడూ జరగనున్న టువంటి అభివృద్ధిని కేవలం నాలుగున్నర సంవత్సరాల కాలంలోని చేశారన్నా రు. కదిరి నియోజక వర్గంలో మారుమూల గ్రామాలకు 100 సంవత్సరాల పాటు మన్నిక కలిగిన రహదారులను నిర్మించామన్నారు. జగనన్న అభివృద్ధి సంక్షేమం రెండు రెండు కళ్ళుగా భావించి రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. గతంలో అధికారంలో ఉన్న చంద్రబాబు నాయుడు తన పరిపాలనలో ఈనాడు కూడా గంపడు మట్టి కూడా వేసిన పరిస్థితి లేదని, ఈనాడు జగనన్న చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక లేనిపోని అబద్దాలతో బురద చల్లే కార్యక్రమాలు చేస్తున్నా రన్నారు. వీటన్నిటిని కూడా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్క వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కష్టపడి పని చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, కన్వీనర్లు, సంబంధిత అధికారులు వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో
# ఇక్రా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థుల ప్రతిభ



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : కర్ణాటక లోని చిక్బళ్లాపూర్ జిల్లా గౌరీ బిందునూరులో నేతాజీ ఇండోర్ స్టేడియంలో నిర్వహిం చిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో కదిరి ఇక్రా స్కూల్ విద్యార్థులు పాల్గొని సత్తా చాటారు. విద్యార్థులకు ఈరోజు అభినంద సభ ఏర్పా టు చేసి ఇక్రా స్కూల్ కరెస్పాండెంట్ నాసిర్ ముఖ్యఅతిథిగా వచ్చిన మౌలానా అబ్దుల్ ఖాదర్ విద్యార్థిని విద్యార్థులకు మెమెంటోను, ధృవీకర పత్రాలని అందజేశారు. అబ్బాయిల వైట్ బెల్ట్ కటాస్ ఈ భాగంలో కాషిఫ్, యాసద న్ ,గోల్డ్ మెడల్ సాధించారు. తస్మియా, అప్స, అర్మా . ఆయిషా. సిల్వర్ మెడల్ సాధిం చారు. మొహమ్మద్ బాగద్, జునేద్, బ్రౌన్జ్ మెడల్ సాధించారు. కరస్పాండెంట్ నాసిర్, అబ్దుల్ ఖాదర్, మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యా ర్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా ముం దుండాలని కరాటే వల్ల మానసికంగా శారీర కంగా దృఢంగా ఉంటా రని పిల్లలలో కాన్ఫిడెంట్ లెవెల్ ని పెంచుతుందని అలాగే రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుందని తెలిపారు అలాగే విద్యార్థి దశ నుంచి పిల్లల్లో మంచి ఆలోచనని ఆలోచనని ఉన్నత విలువల గురించి తోటి విద్యా ర్థులతో ఎలా స్నేహ పూ ర్వకంగా ఉండాలో వారిలో సేవా గుణాన్ని వచ్చే విధంగా ఉపాధ్యాయులు తీర్చిది ద్దాలని కోరారు. నేటి విద్యార్థులు రేపటి పౌరులు వారు దేశ సంపదని నాసిర్ తెలిపారు. సిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ అక్బర్ అలీని విద్యార్థులను కరస్పాండెంట్ నాసిర్ అభినందించారు.

# జెఎన్‌టీయూ బెస్ట్ టీచర్స్ అవార్డుల ప్రకటన




బెస్ట్ టీచర్ల అవార్డులను ప్రకటిస్తున్న జెఎన్‌టీయూ ఉపకులపతి ఆచార్య రంగజనార్దన

**అనంతపురము బ్యూరో మేజర్ న్యూస్ :** అనంతపురము జెఎన్‌టియూ కళాశాల ఆడిటోరియంలో యూనివర్సిటీ అవార్డుల కార్యక్రమాన్ని ఉపకులపతి ఆచార్య జి. రంగ జనార్ధన బుధవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఉపకులపతి గారు మాట్లాడుతూ యూనివర్సిటీ పరిధిలోని కన్స్టూటూయెంట్, ప్రవేటు కళాశాలల టీచర్లకు, ప్రిన్సిపాళ్ళకు, యూనివర్సిటీ ఉమెన్ ఎంపవర్‌మెంట్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్స్, వాలంటీర్స్, రాష్ట్ర ప్రభుత్వ బెస్ట్ టీచర్స్, పేటెంట్స్, యూనివర్సిటి అక్రిషియేష న్స్ అవార్డులను అందజేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులను భాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో అధ్యాపకులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. సమ సమాజ నిర్మాణానికి అధ్యాపకులు మూల స్తంభాలని తెలిపారు. ప్రవేట్ కళాశాలల అధ్యాపకులు వారు సాధించిన అవార్డులు, పేటెంట్స్ ను వర్సిటికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ముఖ్యంగా అధ్యాపకులు తమ దగ్గరున్న సమాచారాన్ని వర్సిటి అందించాల ని, ఈ సమాచారం ఎన్ఐఆర్ఎఫ్, ఎన్ఏసీ ఉపయోగపడుతుందని తెలిపారు.దీని వలన మెరుగైన గ్రేడింగ్ సాధించే అవకాశాలు ఉంటాయని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జీవితంలో ఉపాధ్యాయుని పాత్ర కచ్చితంగా ఉంటుందని తల్లి దండ్రుల తరువాత ఉపాధ్యాయుడు కూడా వ్యక్తి జీవితాన్ని ప్రభావితం చేస్తాడని తెలిపారు. అనంతరం అవార్డు గ్రహీతలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యస్.వి. సత్యనారాయణ, కవికే ప్రిన్సిపాల్ ఆచార్య ఇ.అరుణ కాంతి, యూనివర్సిటీ డైరెక్టర్లు ,సిబ్బంది పాల్గొన్నారు.

## పచ్చదనం పేరుతో
# ప్రజాధనం దుర్వినియోగం
### - జనసేన జిల్లా అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ టి.సి.వరుణ్

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంత నగరంలో పచ్చదనం పేరుతో లక్షల రూపాయిలు వైసీపీ పాలకులు ప్రజాధనం దుర్వినియోగం చేశారని జనసేన జిల్లా అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ టిసి వరుణ్ డిమాండ్ చేశారు. నగరంలోని ఎన్టీఆర్ మార్గ రోడ్డులో నగర పాలక సంస్థ అధికారులు నాటిన మొక్కలను జనసేన శ్రేణులతో కలిసి పర్యటించారు. టీసీ వరుణ్ మాట్లాడుతూ ఒక్కొక్క మొక్కకు వేలాది రూపాయిలు ఖర్చు చేస్తే మొక్కకు ట్రీ గార్డ్ లేదు, నీళ్లు పోసిన పాపాన పోలేదని మండిపడ్డారు. మొక్కలను ఏమాత్రం సంరక్షించకుండా లక్షలాది రూపాయల అవినీతికి తెరదీసిందని ఆరోపించారు. అనంత నగరంలో జరిగిన అభివృద్ధిపై తక్షణమే ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, నగర మేయర్ వసీంలు శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలిబాబురావు, జనసేన రాయలసీమ ప్రాంతీయ మహిళా కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత,జిల్లా ఉపాధ్యక్షులు జయరాంరెడ్డి, నగర అధ్యక్షులు పొదిలిబాబురావు,అంకె ఈశ్వరయ్య,జిల్లా ప్రధానకార్యదర్శులు పత్తి చంద్రశేఖర్,కుమ్మర నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ మార్గ్‌లో నాటిన మొక్కలను పరిశీలిస్తున్న జనసేన నాయకులు

# ప్రతిపక్షాలు అభివృద్ధిని అడ్డుకోవడం బాధాకరం

**- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో జరుగుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిపక్షాలు అడ్డుకోవడం చాలా బాధాకరమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం నియోజకవర్గం అభివృద్ధిపై చేసినటువంటి పనులను తెలిపేందుకు ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ ఎమ్మెల్యే ఇంటి వద్ద నుండి వైయస్సార్ విగ్రహం వరకు నియోజకవర్గ వ్యాప్తంగా వేలాదిమంది నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. తొలుత వైయస్సార్ విగ్రహానికి పూలమేల వేసి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి ఈ ర్యాలీని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పటి నుంచి నియోజకవర్గంలోని నాలుగు మండలాలను అభివృద్ధి బాటలో నడిపేందుకు ఎంతో కృషి చేస్తూ ఉంటే, ప్రతిపక్షాలు బురద చల్లడం మానుకోవాలన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పట్టణంలో 108 కోట్లతో నూతనంగా నిర్మించబోయే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పై అందరికీ సమ న్యాయం జరిగే విధంగా తాను కృషి చేయడం జరిగిందని తెలిపారు. గతంలో గాంధీనగర్ రోడ్డు విస్తరణ, పోతుకుంట ఫ్లైఓవర్ బ్రిడ్జ్, ఇళ్ల పట్టాలు, జిల్లేడు బండ రిజర్వాయర్, కూరగాయల మార్కెట్, తాడిమర్రి రోడ్డు విస్తరణ ఇలా ఎన్నో అభివృద్ధి పనులకు తాను కృషి చేస్తున్నానని తెలిపారు. కొన్ని పార్టీలు పని కల్పించుకొని నాపై కుట్రపల్లి ప్రజలకు అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని తెలిపారు. కుట్ర రాజకీయాలు జరపకుండా అభివృద్ధికి తగిన సలహాలు ప్రతిపక్షాలు ఇచ్చినప్పుడే ధర్మవరం అభివృద్ధికి నోచుకుంటుందని తెలిపారు. ఎవరు ఏమి చెప్పినా, ఎంత అడ్డుపడినా, నా నియోజకవర్గాన్ని ప్రజల సహాయ సహకారాలతో ప్రభుత్వం యొక్క నిధులతో మరింత అభివృద్ధి చేస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మన్లు వేముల జయరాం రెడ్డి, శంషాద్ బేగం, మాజీ కౌన్సిలర్ ఉడుముల రామచంద్ర, మాజీ వైస్ చైర్మన్ లు మాసపల్లి సాయికుమార్, చందామూరి నారాయణరెడ్డి, కాచర్ల అంజి, బాల్ రెడ్డి, సుభాన్ భాష, పట్టణములోని వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు వేలాదిగా పాల్గొని ఈ ర్యాలీని విజయవంతం చేశారు.

# రాష్ట్రస్థాయి యోగాలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఈ నెల 9, 10, 11వ తేదీలలో గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో నిర్వహించిన యోగాసనాల పోటీలలో శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలిచారు. ఇందులో భాగంగా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ వారు నిర్వహించిన నాలుగవ రాష్ట్రస్థాయి యోగాసన పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 350మంది బాలబాలికలు వివిధ విభాగాలలో పాల్గొన్నారు. ఇందులో శ్రీ సత్య సాయి జిల్లా నుండి మాస్టర్ కేటగిరీలో ముదిగుబ్బకు చెందిన జి ప్రభావతి, అదేవిధంగా సబ్ జూనియర్ ట్రెడిషనల్ విభాగంలో ఇ కీర్తి నందన లు తృతీయ స్థానంలో జి తేజస్విని రిథమిక్ ఫెయిర్లో గెలుపొందారు. లేపాక్షి కేజీబీవీ స్కూల్ కు చెందిన ఎం లావణ్య, కనగానపల్లి ఏపీ మోడల్ స్కూల్ కు చెందిన పి.నాగ లావణ్య, కేజీబీవీ స్కూల్ కు చెందిన ఎం హరిత బి వంశిక, సి శ్రావ్య,నాలుగవ స్థాయిలో వి.హరిప్రియ మరియు జడ్పీహెచ్ స్కూల్ కు చెందిన ఎస్.స్నేహ శ్రీ రిథమిక్ ఫెయిర్ల విభాగంలో ఐదవ స్థానాన్ని సాధించారు. యోగాసనాలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను మెమొంటాలను బహుకరించారు. కార్యక్రమంలో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గాజుల సోమేశ్వర రెడ్డి, సెక్రటరీ అంకె సుబ్బరాయుడు,జాయింట్ సెక్రటరీ సాకే ఈశ్వరయ్య, ఈసీ మెంబర్స్ కనగానపల్లి అంకె అశోక్, నరసింహులు, ఎన్ తిరుమలేశు,కరెంట్ ఆది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పలువురు అభినందించారు.

# అంగన్వాడీలపై జగన్‌కు ఎందుకంత కక్ష

**-డిమాండ్లు నెరవేర్చకుండా నిర్బంధాలు,**

**అక్రమ అరెస్టులా - టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణ కేంద్రంలో సబ్ కలెక్టర్ కార్యాలయానికి ఎదురుగా సమస్యల పరిష్కారం కోసం పెనుకొండ, రొద్దం అంగన్వాడీ నిరవధిక ప్రారంభమైన నేపథ్యంలో వారికి తెలుగుదేశం పార్టీ తరపున టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ సంపూర్ణ మద్దతు తెలియచేశారు. జగన్ ఇచ్చిన హామీలనే అంగన్వాడీలు అడుగుతున్నారని, నాలుగున్నరేళ్లైనా వాటిని అమలు చేయలేకపోయారన్నారు. అంగన్వాడీల న్యాయ పోరాటానికి టీడీపీ సంపూర్ణ మద్దతు, టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు అంగన్వాడీల డిమాండ్లు పరిష్కరిస్తారని అంగన్వాడీలకు తెలుగుదేశం పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ అధ్యక్షులు డివి ఆంజనేయులు, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, మాజీ సింగల్ విండో అధ్యక్షులు ఆంజనేయులు, మాజీ ఎంపీపీ నరసింహులు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, గుడిపల్లి మాజీ సర్పంచ్ రంగప్ప, ఆడదాకులపల్లి మాజీ సర్పంచ్ ప్రసాద్, ఎర్రమంచి మాజీ సర్పంచ్ సోము, త్రివేంద్ర నాయుడు, చిన్న పోతన్న వీర చిన్న, వెంకటేష్, గోవిందప్ప, మరియు సిఐటియు నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు సంఘీభావం

**- బికే పార్థసారథి**

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గ కేంద్రంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు అంగన్వాడీ కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జీ బికే పార్థసారథి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బికే పార్థసారథి మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు 11డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి రాక ముందు తెలంగాణ కన్నా అధికంగా వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. అంగన్వాడీల సమస్యలు, వేతనాలను ఇంతవరకు పరిష్కరించలేదని తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు తమ వేతనం నెలకు రూ. 26,000లు చెల్లించాలని, గ్రాట్యూటితో పాటు వారి ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అంగన్వాడీ కార్యకర్తల సమ్మెకు తెలుగుదేశం పార్టీ మద్దతు ఇస్తుందని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## గిరిజన బాలికల హాస్టల్‌ను సందర్శించిన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలో ఉన్న గిరిజన బాలికల హాస్టల్‌ను ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బోయ లత, కెబి శంకరయ్య సందర్శించారు. హాస్టల్లో ఉన్న విద్యార్థినిలతో మాట్లాడి వారి సమస్యలపై ఆరాతీయగా ప్రభుత్వం కేటాయించిన మెను ప్రకారం భోజనం ఇవ్వరు, అసలు మెను బోర్డు కూడా ఎక్కడ వుందో తెలియదు మాకు అన్నారు. సరిగ్గా పాలు, మజ్జిగ కూడా ఇవ్వరు, త్రాగు నీరు కూడా పంచాయితీ నీరు ఇస్తున్నారన్నారు, వాటర్ ట్యాక్స్ అపరిశుభ్రంగా ఉన్నాయన్నారు. వాటినే వంటచేయడానికి ఉపయోగిస్తారు. టాయిలెట్స్ అపరిశుభ్రంగా ఉంటాయి. వంట వండిన తరువాత ఆ పాత్రలు పిల్లలతో మోపిస్తారు. వరండా మొత్తం, క్లాస్ రూమ్స్ కూడా మాతోనే చెత్తను ఊడుపిస్తారు. చలికాలంలో పిల్లలు తాగడానికి వేడి నీళ్లు కూడా ఇవ్వరు, క్వాలిటీ లేని సానిటైజ్ పాడ్స్ ఇస్తున్నారు, మాకు సరిఅయిన పౌష్టిక ఆహారం ఇవ్వడం లేదని ఆరోగ్యం సరిగ్గా లేక దాదాపు 10మంది వరకు వివిధ రకాల అనారోగ్యం దృష్ట ఇంటికి వెళ్లడం జరిగింది అని తెలియజేయడం జరిగింది. వీటిని అన్నియు పర్యవేక్షిస్థు స్టోర్ రూమ్ లో వుండాల్సిన బియ్యం ఇతర రూమ్ లో రెండు బస్థాల బియ్యంను గుర్థించడం జరిగింది. వీటి అన్నిటి మీద ప్రిన్సిపాల్ విజయకుమార్‌ని వివరణ కోరగా నిర్లక్షంగా సమాధానం ఇవ్వడం జరిగిందని, వీటిపై స్పందించిన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు బోయ లత, కెబి శంకరయ్య ఈ సమస్యలపైన మరియు నిర్లక్షంగా వ్యవహరించిన ప్రిన్సిపాల్ విజయ్ కుమార్‌పైన జిల్లా గిరిజన సంక్షేమ అధికారి(డిటిడబ్ల్యుఓ), జిల్లా కలెక్టర్‌కు, రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ శంకర్ రావ్‌కి ఫిర్యాదు చేసి హాస్టల్లో నెలకొన్న సమస్యలను పరిస్కారిస్తామని తెలియజేశారు.

## మానవతను చాటుకున్న సామాజికవేత్త గడ్డం రాజగోపాల్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస :** పట్టణంలోని రామ్ నగర్ లో ఇటీవల చింత రమణదాస్ కుమారుడు ధర్మతేజ ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి పెద్ద ప్రమాదం సంభవించింది. ప్రస్తుతం ఆ అబ్బాయి బెంగళూరు హాస్పిటల్లో చికిత్స జరుగుతున్న విషయాన్ని తెలుసుకున్న ధర్మవరం నియోజకవర్గ సామాజిక వేత్త గడ్డం రాజగోపాల్ బుధవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, వైద్య ఖర్చుల నిమిత్తం 20వేల రూపాయలను అందజేశారు. అదేవిధంగా ఆ ప్రమాదంలో నష్టం జరిగిన అలకుంట కర్ణ కుటుంబ సభ్యులను కూడా పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. తదుపరి బాధిత కుటుంబీకులు రాజగోపాల్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నియోజకవర్గ ఇన్చార్జీల మార్పులే జగన్ పతనానికి నాంది

**- బికె పార్థసారధి**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ బీకే పార్థసారథి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్థసారథి మాట్లాడుతూ నియోజకవర్గ ఇన్చార్జిలను మార్చిన మాత్రాన వైయస్సార్ పార్టీ గెలుస్తుందని అనుకోవడం జగన్ మూర్ఖత్వానికి నిదర్శనం అన్నారు. నీ ఇన్చార్జులు 20శాతం తప్పు చేస్తే జగన్మోహన్ రెడ్డి 80% తప్పులు చేశారని ఆరోపించారు. ఇక మూడు నెలలు మాత్రమే జగన్మోహన్ రెడ్డి పరిపాలన ఉంటుందని తరువాత నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు సిద్ధ లింగప్ప, రవిశంకర్, నరహరి, జిల్లా అధికార ప్రతినిధి రోద్ధం నరసింహులు, నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు చిన్నప్పయ్య, సర్పంచ్ శ్రీనివాసులు, జావీద్, చంద్ర కాంతమ్మ, నాగప్ప, సూరి, షమున్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలి

**అగలి మేజర్ న్యూస్:** అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5లక్షలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలన్నారు. అంగన్వాడీ వర్కర్లకు, హెల్పర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని జీతం లో సగం పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించాలని పేర్కొన్నారు. ప్రమోషన్ల లో హెల్పర్లకు అవకాశం ఇవ్వాలని, చనిపోయిన వర్కర్, హెల్పర్ల కుటుం బంలోనే ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 8వ తేదీ నుండి అన్ని సెంటర్లు మూసివేసి పూర్తిస్థాయి సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు. వెంటనే తమ డిమాండ్లను పరిష్కారం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకమ్మ, జయమ్మ, రమామణి, శిల్ప, నరసమ్మ, భాగ్యమ్మ రంగమ్మ, రమాదేవి, అనిత లక్ష్మి శ్రీదేవి, సుధారాణి, లక్ష్మీ, మంజమ్మ,పుట్టతాయమ్మ అంగన్వాడి కార్యకర్తలు సహాయకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలు అంగన్వాడీలకు వర్తింపజేయాలి : పల్లె

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకా లు అంగనవాడి కార్యకర్తలకు, నిరువదికి సమ్మె ఆయాలకు వర్తింపజే యాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఎంబి క్రాస్ సిడిపిఓ ఆఫీస్ ముందు అంగన్వా డీలు, గత రెండు రోజుల నుండి తమ న్యాయమైన డిమాండ్లను, పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేపట్టారు. వీరికి ఆయన మద్దతును ఇచ్చారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వైకాపా ప్రభుత్వం, అధికారంలోకి రాకముందు అంగ న్వాడీలకు వేతనాలు పెంచుతామని, మీ సమస్యలు పరిసరిస్తా మని హామీ ఇచ్చి ప్రభుత్వం లోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా, కాలయా పన చేయడం తగదన్నారు. అంగన్వా డీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు, ఇవ్వాలని, మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వా డీలుగా మార్చి, పదోన్నతులు కల్పిం చాలని, బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్, పెంచి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే రేపటి రోజు నిరసనలో పాల్గొనే అంగన్వాడీ కార్యకర్తలకు నల్లమా డ, ఒడిసి మండలాల వారికి భోజనాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకు లు, శ్రీరాములు, రమణ, లక్ష్మీనారా యణ, కుళ్లాయప్ప, అంగన్వాడీ కార్యకర్తలు, మణి మాల, విమలమ్మ, ఆదిలక్ష్మి, రంగమ్మ, ఆశీర్వాదమ్మ, జయమ్మ, కళావతి, తోపాటు పలువురు కార్యకర్తలు, ఆయాలు, తెలుగుదేశం నాయకులు ఆర్ఎంపీ జాకీర్, శాను, మల్లపల్లి ఓబుల్ రెడ్డి, తోపాటు పలువురున్నారు.



# 15న వేలంపాట

నల్లచెరువు,మేజర్ న్యూస్: మండల పరిధిలోని ప్రసిద్ధపుణ్యక్షేత్రం పాలపాటిదిన్నె శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఒకసంవత్సరం కాలంపాటు (శ్రావణమాసం మినహాయించి) టెంకాయలు, పూజా సామాగ్రి. ,పూలహారాలు , వీడిపూలు విక్రయాలు, పార్కింగ్ రుసు ము వసూలుచేయు హక్కులను పొందుటకు 15 వతేదీ బహిరంగ వేలం పాట నిర్వహించునట్లు. వేలంపాట యందు పాల్గొన్నదలిచిన వారు దరావత్తుగా 20 వేలు చెల్లించాల్సి ఉంటుందని ఆలయ కమిటీ అధ్యక్షుడు డీ.భాస్కర్ రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు.

# సిసి రోడ్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే..

కదిరి, మేజర్ న్యూస్ : నంబులపూలకుంట మండల కేంద్రం ఆర్ అండ్ బి రోడ్డు నుండి జగనన్న కాలనీకి నిర్మిస్తున్న నూతన సిమెంట్ కాంక్రీట్ రోడ్డు ను కదిరిఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ మంచి మన్యకతో రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతి నిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తపాలా శాఖ సమ్మె..

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల తపాలాశాఖ సిబ్బంది సమ్మెలోకి వెళ్లినట్లు వారు తెలిపారు. బుధవారం వారు సపాల కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తపాలా ఉద్యోగులకు ఎనిమిది గంటలు పని కల్పన, సివిల్ సర్వెంట్ గా గుర్తించి, సర్వీస్ ను ఇంక్రిమెంట్ చెయ్యాలని, కమేలేష్ చంద్ర కమిటీ సిఫార స్సు చేసిన జిడియస్ కు వర్తంప చేయాల న్నారు. కార్యక్రమంలో నరశింహులు.రమణ. తదితరులు పాల్గొన్నారు.



# అక్కా,చెల్లెమ్మలకు సొంత ఇంటి కల నెరవేర్చడమే ఎమ్మెల్యే లక్ష్యం

అమడగూరు, మేజర్ న్యూస్ :
అక్కా, చెల్లెమ్మలకు సొంతింటి కల నెరవే ర్చడమే ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి లక్ష్యం అని మండల వైఎస్ఆర్సిపి పరిశీల కులు డాక్టర్ బొగ్గు సురేష్ పేర్కొన్నారు. డాక్టర్ బొగ్గు సురేష్ మాట్లాడుతూ అక్కా చెల్లెమ్మలకు, సొంతిం టి కల నెరవేర్చాలని దృఢ సంకల్పంతో పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పుట్టపర్తి నియోజక వర్గం లోని ఆరు మండలాలకు దాదాపు 25 వేల పక్కా ఇల్లు మంజూరు చేయించారన్నారు. ముడలానికీ ఏకంగా 4000, పక్కా గృహాలు మంజూరు చేసి, ప్రతి అక్క, పెద్ద చెల్లమ్మ లకు సొంతింటి కల నెరవేర్చిన ఘనత దుద్దు కుంట శ్రీధర్ రెడ్డికే దక్కుతుం దన్నారు. దాంతో మండలంలో అన్ని గ్రామాల్లో హౌసింగ్ లబ్ధిదారులకు సిమెంటు, ఇతరత్రా బిల్లులు ఎమ్మెల్యే దుద్దుకుంట ప్రత్యేక చొరవతో హౌసింగ్ సమస్యలు పరిష్కా రమయ్యాయి. చివరి రోజు మండల కేంద్రంలోని ఆమడ గూరు, ఏ కొత్తపల్లి, పేరామవండ్లపల్లి , పుట్లవాండ్లపల్లి, తదితర గ్రామాల్లో బుధవారం హౌసింగ్ అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు ఆధ్వర్యంలో నిరుపేదలు నిర్మించు కున్న పక్కా ఇళ్లను పరిశీలించి, వారి సమస్యలను అధికా రులు ప్రజాప్రతిని ధులు, ఎంతో ఓపికతో విని, అక్కడకక్కడే హౌసింగ్ సమస్యలు పరిష్కరించడంతో ఆయా గ్రామాల ప్రజలు, పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి, సచివాల కన్వీనర్ హరినాథ్ రెడ్డి, మండల డీలర్ల సంగం అధ్యక్షులు కొండారెడ్డి, ఎంపీటీసీలు పెద్దపయ్య, నాగరాజు, కో ఆప్షన్ మెంబర్ ఖాజాపీరా, మండల సచివాలయ కన్వీనర్ జయప్ప, సింగల్ విండో అధ్యక్షులు బొట్టు స్వామి, మండల బూత్ కమిటీ కో కన్వీనర్ లక్ష్మీనా రాయణ, రెడ్డి,హౌ సింగ్ ఏఈ సుదర్శన్ యాదవ్, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఇంజనీరింగ్ గా అసిస్టెంట్ జ్యోతి,, వార్డు మెంబర్ మూర్తి, మైనార్టీ నాయకులు బాబ్జాన్, శ్రీకాంత్, కెవి రమణ, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిదులు, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలనకు మరో అవకాశం ఇవ్వండి : ఎమ్మెల్యే

ఓబులదేవర చెరువు, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పాలన అన్ని వర్గాలవారికి జనరం జికంగా పాలన అందిస్తున్నాడని, 2024లో మరొకమారు ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డికి అవకాశం ఇవ్వాలని ప్రజలను ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి కోరారు. బుధవారం మండల పరిధిలోని మిట్టపల్లి పంచాయ తీకి చెందిన, మిట్టపల్లి, వణుకు వారి పల్లి, మల్లాపల్లి గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో ఆయన పాల్గొ న్నారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే ఆయా గ్రామాల్లో ప్రతి గడపకు వెళ్లి ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ సమస్యలు ఉంటే అడిగి తెలుసుకున్నారు. భూమి, ఇండ్లు, పింఛన్లు గురించి సమస్యలు ఆయన దృష్టికి తెచ్చారు. వెంటనే సంబంధించిన అధికారులతో ఆ సమస్యలపై చర్చించి పరిష్కారం చేయాలని అయ్యా శాఖల అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భర్త మజీద్, ఎంపీటీసీ రమణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటిసి దామోదర్ రెడ్డి, ఎంపీపీ తుమ్మల, పర్వీన్ షామీర్ భాష, టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి, స్థానిక నాయకులు నాగరాజు నాయుడు, హుస్సేన్, అగ్రి బోర్డ్ చైర్మన్ లక్ష్మారెడ్డి, సర్పంచులు బాబు, రామచంద్ర రెడ్డి, ఎంపీటీసీలు, డీలర్లు, నాయకులు గొల్లపల్లి వెంకట్ రెడ్డి, అశ్వత్ రెడ్డి, ప్రభాకర్ నాయుడు, మాజీ సర్పంచ్ రొద్దం గోవింద్ రెడ్డి, తహసిల్దార్, సోమనాథ్ రెడ్డి, హౌసింగ్, ఏ ఈ, హరి, ఆర్డబ్ల్యూఎస్ జే ఈ, దీపిక రెడ్డి, సచివాల య సిబ్బంది, వాలంటీర్లు, ఆశాలు, హ రుణ్, శ్రీనివాస్ రెడ్డి,

# డిమాండ్ల సాధనకై అంగన్వాడి కార్యకర్తల సమ్మె

**కదిరి, మేజర్ న్యూస్ :**
రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి వర్కర్స్ , హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యా ప్తంగా సమ్మెలో బుధవారం 2వ రోజు కదిరి పట్టణ మునిసి పల్ ఆఫీసు నందు అంగన్వాడి అండ్ వర్క్ హెల్పర్స్ ఆధ్వర్యంలో సమ్మె కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాబు న్నిసా, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.ఎల్. నరసింహు లు మాట్లాడుతూ అంగన్వాడి వాళ్లకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలని తక్షణమే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటిని అమలు చేయాలని, మినీ సెంటర్లను తక్షణమే మెయిన్ సెంటర్లుగా మార్చాలి, మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు పెంచాలి, ఆఖరి వేతనంలో 50% పెన్షన్ ఇవ్వాలి, హెల్పర్ల ప్రమోషన్ లో నిబంధన రూపొం దించాలి, రాజకీయ జోక్యం అరికట్టాలి, సర్వీసులో ఉండి చనిపోయిన అంగన్వాడీ కుటుం బంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి, బీమా అమలు చేయాలి, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలి, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలి, వైయస్సార్ సంపూర్ణ పోసిన మెనూ చార్జీలు పెంచాలి, గ్యాస్ ను ప్రభుత్వం సరఫరా చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న సెంటర్ హత్యలు 2017 టీఏ బిల్లులు ఇతర బకాయిలు వెంటనే ఇవ్వాలి, లబ్ధిదా రులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలి. ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలి, యాప్లను రద్దుచేసి ఒక యాప్ ద్వారా విధులు నిర్వహించి ఇలా చేయాలని ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని కోరుతూ ఈ సమ్మె కార్యక్రమం లో సిఐటియు కదిరి పట్టణ సిఐటియు నాయకులు బాబ్ జాన్, ఫాజిల్, ముస్తాక్, నారాయణ తదితరులు పాల్గొనడం జరిగింది.



# వేతన సవరణ బకాయిలు ఇవ్వాలని నిరసన

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : కదిరి డిపో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోషియేషన్ నాయ కులు, సభ్యులు బుధవారం కదిరి డిపో గ్యారేజి గేట్ వద్ద అధ్యక్షుడు రామక్రిష్ణ నేతృత్వములో ధర్నా నిర్వహించారు. రాష్ట్ర నాయకులు ఇచ్చిన 51 డిమాండులను పరిష్కరించాలని, వేతన సవరణ బకాయిలు ఇవ్వాలని, కొత్త బస్సులు తెప్పించా లని, కొత్త రూట్లో బస్సులు రూట్లను ఏర్పాటు చేయాలని, కారుణ్య నియమకాలు చేపట్టి, సర్వీసు లో చనిపోయిన, అనారోగ్యం తో పదవి విరమణ పొందిన ఉద్యోగులకు ప్రత్యా మ్యాయ ఉద్యోగము ఇవ్వాలని కోరారు. ప్రతి ఉద్యోగికి కరపత్ర ములను అందజేసి నిరశన వ్యక్తం చేస్తామని నాయకులు హరిమోహన్, ఎన్.వి. రమణ తెలిపారు. ఈ కార్యక్రమములో సెక్రటరీ గంగన్న, లీడర్ భాస్కర్, గంగాధర్, సోము, సురేంద్ర,ర మణ, ఆచారి, అంజనప్ప, జనార్ధన పాల్గొన్నారు.



# అంగన్వాడీ కార్యకర్తల సమ్మె

లేపాక్షి మేజర్ న్యూస్: లేపాక్షి మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ఏఐటీయూసీ, సిఐటియు సంఘాల ఆధ్వర్యంలో అంగన్వాడీల సమ్మె జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత ఏఐటీయూసీ నుండి సంపూర్ణమ్మ, సిఐటియు నుండి ధనమ్మ అధ్యక్షత వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, సిఐటియు జిల్లా నాయకుడు రాజప్ప ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్లకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు రూపాయ లు ఇవ్వాలని, నాణ్యమైన సరుకులు సరఫరా చేయాలని తదితర డిమాండ్లతో ఈసమ్మె చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి మద్దతు ఇచ్చిన రాజకీయ పార్టీల నాయకులకు, ప్రజా సంఘాల నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి, లేపాక్షి మండల ఏఐటియూసి నాయకుల శివప్ప, గౌతమ్, సిఐటియు నాయకులు నరసింహప్ప, రైతు సంఘం నాయకులు గంగాధరప్ప, అంగన్వాడీ వర్కర్లు దేవి, మాలిన, ఆనందమ్మ, షామీరా ,నాగమణి, చంద్రకళ, భాగ్యమ్మ తిప్పక్క తదితరులు పాల్గొన్నారు.



# సంక్రాంతికి వెహికల్ అండర్ పాస్ సిద్ధం..

## – ఆర్ఓబీ వద్ద పనులు పరిశీలించిన ఎమ్మెల్యే అనంత

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** నగరంలోని టవర్ క్లాక్ సమీపంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద వెహికల్ అండర్ పాస్ పనులు రానున్న సంక్రాంతి నాటికి పూర్తవుతాయని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఆర్ఓబీ వద్ద జరుగుతున్న పనులను బుధవారం ఆయన పరిశీలించారు. కాంట్రాక్ట్ ప్రతినిధులు, రైల్వే, ఎన్‌హెచ్ అధికారులతో మాట్లాడారు. పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ నగరంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని జాతీయ రహదారి పనులు చేపట్టామన్నారు. ఈ పనులు దాదాపు పూర్తి కావచ్చాయని తెలిపారు. ఇప్పటికే ప్రజల సౌకర్యార్థం బ్రిడ్జిని అందుబాటులోకి తెచ్చామని, అండర్ పాస్ పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయని చెప్పారు. సంక్రాంతి పండుగ నాటిని అండర్ పాస్ పూర్తవుతుందన్నారు. అదేవిధంగా భూ సేకరణకు సంబంధించి నిధులు కూడా మంజూరైందన్నారు. భూమి కోల్పోయే వారి





ఖాతాల్లో త్వరలోనే నిధులు జమ చేసి బ్రిడ్జి వద్ద సర్వీస్ రోడ్డుతో పాటు ఇతర ప్రాంతాల్లో పనులు కూడా ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వెంట మేయర్ మహమ్మద్ వసీం, వైసీపీ నగర అధ్యక్షుడు చింతా సోమశేఖరరెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ గౌస్‌బేగ్, వక్ఫ్‌బోర్డు జిల్లా అధ్యక్షుడు కాగజ్‌ఘర్ రిజ్వాన్, కార్పొరేటర్ సైఫుల్లా బేగ్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ తదితరులు ఉన్నారు.

# సంక్షేమం,అభివృద్ధి లక్ష్యంగా వైసిపి ప్రభుత్వం

## – ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి

**ముదిగుబ్బ మేజర్ న్యూస్:**

ప్రజా సంక్షేమం, అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా గత నాలుగు సంవత్స రాలుగా మన ప్రభుత్వం పలు విప్లవాత్మక చర్యలు చేపట్టిందని అందులో భాగంగానే సుమారు ఏడు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన పలు అభివృద్ధి పనులను బుధవారం ప్రారంభించి నట్లు ధర్మవరం శాసనస భ్యులు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి తెలిపారు. సుమారు 24 లక్షల రూపాయల వ్యయంతో స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ లో నిర్మించిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ వారి కార్యా లయ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిగుబ్బ పట్టణ ప్రజల దాహార్తి తీర్చడా నికి సుమారు 50 లక్షల రూపాయల వ్యయంతో త్రాగునీటి పథకానికి అదనపు పైప్ లైన్ ఏర్పాటు, ఆరున్నర కోట్ల రూపాయల వ్యయం తో పట్టణ ములో సీసీ రోడ్ల ఏర్పాటు, 24 లక్షల రూపాయల వ్యయంతో స్థానిక సబ్ స్టేషన్ లో నూతన కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే ఆర్డీఎస్ పథకం క్రింద అనంతపురం జిల్లాలో సుమారు 1200 కోట్ల రూపా యల వ్యయంతో అదనపు విద్యుత్ సబ్‌స్టేషన్లు,



ఫీడర్ల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండల పరిధిలో దొరికిల్లులో నిర్మిస్తున్న విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు త్వరలోనే పూర్తి కావడం జరుగుతుందని, మంగళ మడక తదితరు గ్రామాల ప్రజల, రైతుల డిమాండ్ మేరకు నూతనంగా విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం పనులు త్వరలోనే చేపట్టడం జరుగుతుందన్నారు. నానాటికి పెరుగుతున్న రైతాంగ విద్యుత్ అవసరాల తీర్చడానికి భవిష్యత్ ప్రణాళికలు రూపొం దించి అమలు చేస్తున్న ట్లు ఆయన తెలిపారు. ప్రజా సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందన్నారు. ముదిగుబ్బ పట్టణ ప్రజల దాహార్తి తీర్చడానికి అదనపు పైపులైన్ నిర్మాణం పూర్తి చేసి త్రాగునీటి అవసరాలను తీర్చడం జరుగుతుందని, పట్టణంలో అన్ని వీధులలో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, జడ్పీటిసి తిరుమల సేవే నాయక్, మండల కన్వీనర్ సివినారా యణరెడ్డి, సీనియర్ నాయకులు ఇందు కూరు నారాయణరెడ్డి, గ్రామ సచివాలయాల కార్యదర్శి భాస్కర్, మండల ఉపాధ్యక్షులు కృష్ణమ్మ వెంకటేశ్వర రెడ్డి, వెంకటరెడ్డి, ముదిగుబ్బ సర్పంచ్ లక్ష్మీదేవి చెండ్రా యుడు, పరంధామ రెడ్డి, సుధాకర్ రెడ్డి, దొరికిల్లు చంద్ర, అంజి, విద్యుత్ శాఖ ఎస్సీ సురేంద్ర, డి ఈ మోజేష్, ఏడిఏ సుబ్రమణ్యం, ఎంపీడీవో విజయ లక్ష్మి, వివిధ శాఖల అధికారులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ సంకల్పయాత్రలో అధికారుల నిర్లక్ష్యం..

- అందరికీ సంక్షేమ పథకాలను అందించలేకపోతున్న అధికారులు
- ఆయుష్మాన్ భారత్ కార్డు మీద కనపడని మోడీ బొమ్మ
- ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ఆరోగ్యశ్రీగా కొనసాగింపు

**అనంతపురం మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రధాన లక్ష్యం కేంద్ర ప్రభుత్వం పథకాలపై ప్రతి గ్రామపంచాయతీ లోను అవగాహన కల్పిస్తూ అర్హత ఉండి ఇంతవరకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల కొరకు నమోదు చేసుకోలేని(లెఫ్ట్ ఓవర్ బెనిపిషియరిష్) లబ్ధిదారులు కూడా అన్ని సంక్షేమ పథకాలను నమోదు చేసుకోవాలనే ప్రధాన లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడి ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహిస్తుంది. అయితే ఈ యాత్ర లో మిగిలి పోయిన లబ్ధిదారులను గుర్తించి వారికి లబ్ధి పొందే విధంగా చేయడంలో విఫలమవుతూ ఈ యాత్ర లక్ష్యాన్ని నీరుగారిస్తున్నట్లు అనేకమంది ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా 17 కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల -ఆయుష్మాన్ భారత్, పీఎం గరీబ్ కళ్యాణ్ యోజన, దీన దయాళ్ అంత్యోదయ యోజన, పీఎం ఆవాజ్ యోజన, పీఎం ఉజ్వల్ యోజన, పీఎం విశ్వకర్మ ,పీఎం కిసాన్ సమాన్, కిసాన్ క్రెడిట్ కార్డ్, హర్గర్ జల్ జల్ జీవన్ మిషన్,స్వామిత్వ యోజన, జన్ధన్ యోజన,అటల్ పెన్షన్ యోజన,జీవన్ జ్యోతి బీమా యోజన,సురక్ష బీమా యోజన,పీఎం ప్రణామ్,నానో సెటిలైజర్ లాంటి పథకాలపై దృష్టి పెట్టి వాటికి సంబంధించిన ప్రభుత్వ అధికారులు యాత్ర నిర్వహిస్తున్న గ్రామాలలో ఇంటింటికి పిలుపునిచ్చి అందరికీ లబ్ధి చేకూర్చాల్సింది పోయి అధికారులే విధులకు డుమ్మా కొడుతు, చాలామంది అధికారులు యాత్రలో హాజరు వేసి వెళ్లిపోయినట్లు వినికిడి. 2047 సంవత్సరం నాటికల్లా భారతదేశాన్ని అభివృద్ధి చెందుతున్న దేశం నుండి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే ప్రధాన సంకల్పంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ యాత్రను ప్రతి గ్రామంలోనూ నిర్వహిస్తూ ప్రభుత్వ కార్యాలయాలను ప్రజల వద్దకే తీసుకువచ్చి వారికి లబ్ధి చేకూర్చాలని అనుకున్నారు... అయితే ఇక్కడ ప్రభుత్వ అధికారుల వైనం ఇలా ఉంది.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
నార్పల, కూడేరు, యల్లనూరు,
విడపనకల్లు, పుట్లూరు

# సపోజ్ క్రిస్మస్ వేడుకలు

## – పాస్టర్స్, క్రైస్తవులకు ఆహ్వానం తెలిపిన జేసీ అస్మిత రెడ్డి



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడపత్రి పట్టణంలో క్రైస్తవులం దరూ కలిసి జరగబో యే సపోజ్ క్రిస్మస్ వేడుకలు విజయ వంతం చేయాలని సమావేశం ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా తాడిపత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ జేసీ అస్మిత్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని ప్రతి చర్చి వద్దకు వెళ్లి పాస్టర్లకు ఆహ్వాన పత్రిక అందజేసి అనంతరం క్రిస్మస్ కానుకగా పాస్టర్లకు నూతన వస్త్రాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ సాయంత్రం జరగబోయే ఐక్య క్రిస్మస్ వేడుకలకు క్రైస్తవులు ప్రతి ఒక్కరు పాల్గొని ప్రేమ విందును స్వీకరించాలని ఆహ్వానం తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ విజయ్ కుమార్, పాస్టర్స్, క్రైస్తవులు పాల్గొన్నారు.

# మట్కా నిర్వహిస్తే కఠిన చర్యలు

## – ట్రైనీ డిఎస్పి బి. హేమంత్ కుమార్

తాడిపత్రి మేజర్ న్యూస్ : తాడపత్రి పట్టణ పోలీస్ స్టేషన్ లో ట్రైని డిఎస్పి బి. హేమంత్ కుమార్ మట్కా బీటర్లకు బుధవారం కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇందులో భాగంగా పట్టణంలో చుట్టుపక్కల ఎక్కడే గాని మట్కా, జూదాలను నిర్వహిస్తే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని మట్కా బీటర్లకు వార్నింగ్ ఇచ్చారు.



# టీడీపీ హయాంలో పంచాయతీలకు స్వర్ణయుగం

**-నియంత పాలనకు స్వస్తి...**
**-ప్రజాపాలనకు శ్రీకారం చుడుదాం.. బికె పార్థసారథి**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గ్రామాల అభివృద్ధి కై సర్పంచ్ ల సమర శంఖరావం కార్యక్రమంలో భాగంగా సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నియోజకవర్గం ఇంచార్జ్ బికె. పార్థసారథి ఆధ్వర్యంలో సర్పంచ్‌లు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ లతో సమావేశం నిర్వహించారు. అనంతరం పార్థసారథి మాట్లాడుతూ సర్పంచ్లకు వచ్చే ఆదాయాలతో పాటు అందులో ఉన్న నిధులను కూడా తెరవ వెనుక స్వాహా చేస్తున్నారు. పంచాయితీలకు నిధులు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అధికార ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలు సహించలేక 20 మంది సర్పంచులు ఆత్మహత్య చేసుకున్న ప్రభుత్వం స్పందించిన పాపాన పోలేదని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబు నాయుడు హయాంలో పురోగమనం చెందితే ఈ మూర్ఖుడు జగన్మోహన్ రెడ్డి హయాంలో తిరోగమనం చెందాయి. చంద్రబాబు నాయుడు హయాంలో నరేగా పనులు సమర్థవంతంగా అమలు చేసి దేశానికి ఆంధ్రప్రదేశ్ ఆదర్శమయింది అయితే నేడు పంచాయతీలకు గ్రహణం పట్టింది. పట్టణాలతో సమానంగా పల్లెలను కూడా అభివృద్ధి చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి చంద్రబాబు నాయుడుది అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల్లో మరుగుదొడ్లు, వీధుల్లో ఎల్‌ఇడి బల్బులు ఘనత అప్పటి పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా నారా లోకేష్ బాబుకి దక్కుతుందని కొనియాడారు. ప్రజల సానుభూతితో గెలిచి ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి గ్రామాలను నిలువ దోపిడీ చేస్తున్న ఈ నియంత పాలన పారద్రోలి ప్రజల పాలనను తిరిగి తెచ్చుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూషణ్, ప్రస్తుత సర్పంచ్లు, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# వృత్తి పనులతోనే జీవనాధారం

**- బైరెడ్ సంస్థ డైరెక్టర్ రామారావు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** చేతి వృత్తి పనులు జీవన ఆధారమును కల్పిస్తాయని, ఇటువంటి వృత్తికి శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని బైరెడ్ సంస్థ డైరెక్టర్ రామారావు శ్రీ సత్య సాయి ఆర్గనైజేషన్ అధ్యక్షులు సత్యనారాయణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్యవైశ్య పాత సత్రంలో నవంబర్ 1వ తేదీ నుండి డిసెంబర్ 13వ తేదీ వరకు శ్రీ సత్య సాయి సేవ ఆర్గనైజేషన్ ధర్మవరం సమితి భజన మండలి ఆధ్వర్యంలో బైరెడ్డి వారి సహకారంతో 43మంది మహిళలకు 45 రోజులు పాటు వివిధ వృత్తుల మీద శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణలో మగ్గం పనిమీద జెర్దోస్ అనే వర్కు, బ్లౌజ్ డిజైన్స్, రెడీమేడ్ జడలు, బొకేలు, శారీ పెయింటింగ్, చీరలపై వివిధ రకాల డిజైన్లు నీటి లాంటి వాటిపై శిక్షణ ఇవ్వడం జరిగింది. చివరి రోజు బుధవారం శిక్షణ పూర్తి చేసిన 43మంది మహిళలకు రామారావు, సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో సర్టిఫికెట్లను ఇవ్వడం జరిగింది. అనంతరం శిక్షణ పూర్తి చేసిన మహిళలు మాట్లాడుతూ ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు మాకు మంచి జీవితాన్ని జీవన ప్రమాణాన్ని పెంచేందుకు ఎంతో దోహద పడింది అని తెలుపుతూ శ్రీ సత్య సాయి సేవ ఆర్గనైజేషన్, భజన మండలి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# టీడీపీ అభివృద్ధిని అడ్డుకుంటుందనడం సరి కాదు

**- తెలుగుదేశం పార్టీ నాయకులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం నియోజకవర్గంలో జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ తప్పకుండా ఆహ్వానిస్తుందని, అలాంటిది ఎమ్మెల్యే కేతిరెడ్డి అభివృద్ధిని అడ్డుకుంటుంది అనడం సరి అయిన పద్ధతి కాదని తెలుగుదేశం పార్టీ నాయకులు కమతం కాటమయ్య, ఫణి కుమార్, పురుషోత్తం గౌడ్, నాగూర్ హుస్సేన్, పరిసే సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు ఎర్రగుంటలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ అభివృద్ధికి బ్రాండ్, అంబాసిడర్ తెలుగుదేశం పార్టీ నేనని తెలిపారు. గత తెలుగుదేశం పార్టీ హయాములో పేదల ఇళ్ల పట్టాలు మంజూరు కోసం పోతుల నాగేపల్లి భూసేకరణ చేస్తే రైతులను రెచ్చగొట్టి ఉసిగొల్పి అభివృద్ధిని అడ్డుకున్నది ఎవరో ప్రజలకు తెలుసునని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇల్లును కూల్చడం, పచ్చని చెట్లు నరకడం, దౌర్జన్యాలు, భూకబ్జాలకు పాల్పడం, ఇదేనా అభివృద్ధి అని కేతిరెడ్డిని ప్రశ్నించారు. 2014-19 తెలుగుదేశం పార్టీ హయాంలో నియోజకవర్గ వ్యాప్తంగా రెండు వేల కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి బాట నడిపించింది ప్రజలకు తెలుసునని తెలిపారు. అదేవిధంగా కదిరి రైల్వే గేట్ ఉపరితల వంతెన నిర్మాణంలో బాధితులకు ఎక్స్గ్రేషియా ఇవ్వడంలో వైసీపీ ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తుందోనని తమకు న్యాయం చేయాలని వారు కోరడం జరిగిందని తెలిపారు. 138 కుటుంబాలలో దాదాపు 35మంది హైకోర్టు స్టే తెచ్చుకున్నారని, మిగిలిన వారిలో దాదాపు 50మందికి మాత్రమే నష్టపరిహారం చెల్లించారని మిగిలిన కుటుంబాలకు కూడా నష్టపరిహారం చెల్లించిన తరువాతనే ఇల్లు తొలగింపు కార్యక్రమాలను చేపట్టాలని పరిటాల శ్రీరామ్ అధికారులను కోరడం జరిగిందని వారు గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తప్పక అధికారంలోకి వస్తుందని, వచ్చిన వెంటనే అందరిని చట్టం ముందు దోషులుగా నిలబడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబటి సనత్, రాళ్లపల్లి షరీఫ్, మారుతి స్వామి, కత్తుల బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర కరువు బృందం పరిశీలన



**పరిగి, మేజర్ న్యూస్ :** పరిగి మండలం కరువు పరిస్థితుల గురించి పరిశీలన చేయుటకు కేంద్ర కరువు పరిశీలన బృందం నందు పి దేవేంద్ర రావు, ప్రదీప్ కుమార్, అంజు బసేరా రావడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు మాలగుండ్ల శంకర నారాయణ, జాయింట్ కలెక్టర్ చేతన్ ఐఎఎస్, సబ్ కలెక్టర్ కె కార్తీక్ ఐఎఎస్ హాజరయ్యారు. కేంద్ర కరువు పరిశీలన బృందం మోద గ్రామంలో రైతు ఎం అశ్వర్థమ్మ భర్త ఎం శివప్ప, సర్వే నంబరు 192-2 నందు 3.18 ఎకరాల మొక్కజొన్న పంట ని పరిశీలించడం జరిగింది. ఎం అశ్వర్థమ్మ జూన్ మాసంలో పంట సాగు చేసారని, వర్షం లేని కారణంగా పంట ని ఇప్పటి వరకూ పొలంలో అలాగే వదిలేసారని తెలియజేయడమైనది. మొక్కజొన్న 3.18 ఎకరాలకు గాను 75000, వేరుశనగ 1.1 ఎకరాలకు 30000 పెట్టుబడి పెట్టి నష్టపోయానని కరువు పరిస్థితులు వలన పంట పండక అలానే పొలంలో వదిలేసిన పరిస్థితి గురించి కరువు పరిశీలన బృందానికి తెలియజేయడమైనది. వ్యవసాయ శాఖ డిఎఓ సుబ్బరావు, ఎడిఎలు అల్తాఫ్ అలీ, ఎపిడి శివనంద నాయక్, ఇరిగేషన్ డిఇ లక్ష్మీనారాయణ, పరిగి మండల ఎంఎఓ విజయ భారతి, ఎమ్మార్వో సౌజన్య లక్ష్మి, ఎంపిడిఓ సరస్వతి, స్థానిక సర్పంచు, ఎంపిటిసి, ఎంపీపీ, జడ్పీటీసీ, ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు
# ఇండ్ల స్థలాల కోసం పోరాటం

**-సీపీఎం**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలం పాలసముద్రం గ్రామం నందు ఇల్లు లేని నిరుపేదలు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇండ్ల స్థలాల కోసం భూ పోరాటం చేస్తున్నారు. సమస్య పరిష్కారం కోసం అధికారులు, నాయకులను చర్చలకు ఆహ్వానించి చర్చలు జరిపారు. మొత్తంగా చూస్తే పేదల ఐక్య పోరాటంతో అధికారుల నుండి సానుకూలత వచ్చింది. చర్చలలో ముఖ్యంగా వడ్డెర కులస్తులు స్వాధీన అనుభవంలో ఉన్న స్థలాలకు పొజిషన్ సర్టిఫికెట్లు వీలైనంత తొందరలో ఇస్తానని చెప్పడం జరిగింది. అదేవిధంగా గతంలో పట్టాలు పొందిన వారికి పట్టాలను పూర్తిగా పరిశీలించి పట్టాల మేరకు స్థలాలు కేటాయించి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఇళ్ల స్థలాల కోసం కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి ఆధార్, రేషన్, ఓటర్ కార్డు ప్రామాణికంగా తీసుకుని ఇప్పటికే దరఖాస్తులను 90రోజుల్లో ఇల్లు పథకం కింద ఆన్లైన్లో నమోదు చేస్తున్నామని, అదేవిధంగా ఎవరికైనా ఓటర్ కార్డు లేకపోతే వారి దరఖాస్తులను స్పందన కింద నమోదు చేసి అర్హులైన వారికి ఇప్పటికే పేదలు గుడిసెలు వేసుకున్న స్థలాలంలోనే వీలైనంత మందికి పట్టాలిస్తామని, ఇంకా మిగిలి ఉంటే ప్రత్యామ్నాయ స్థలాన్ని కూడా చూసి న్యాయం చేస్తామని చెప్పడం జరిగింది. జరుగుతున్న పరిణామాల మీద రెండు రోజుల్లో సదరి స్థలాలలో పర్యటించి ఉన్నతాధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని చెప్పడం జరిగింది. చివరిగా చర్చల సారాంశ మొత్తాన్ని పోరాట కేంద్రంలో పేద ప్రజలకు వివరించి, పేదవాడి సమస్య పరిష్కారానికి పోరాటమే మార్గమని ప్రతి ఒక్కరూ కలిసి పోరాడితే హక్కులు సాధించుకోగలమని వివరించారు. చర్చలలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఇంతియాజ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశులు, ఇండ్ల స్థలాల పోరాట కమిటీ సభ్యులు అంజలాదేవి, వెంకట లక్ష్మమ్మ, అచ్చమ్మ, వజీర్ అశ్విని, నారాయణ, ఓంకార్, రామాంజనేయులు, గంగరా, లక్ష్మీనారాయణ, లక్ష్మీదేవి, అశ్వత్తమ్మ, షాను, ప్యారిమా, షాతాన్, నాగలక్ష్మి, రామలక్ష్మమ్మ, అంపమ్మ, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజు తపాలా ఉద్యోగుల సమ్మె

**-సంఘీభావం తెలిపిన టిడిపి నాయకులు**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ పిలుపుమేరకు రెండో రోజు కొనసాగుతున్న సమ్మెకు టిడిపి నాయకులు సంఘీ భావం తెలిపారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ తపాలా సిబ్బంది ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే సేవలు అందిస్తారని తపాల వ్యవస్థ బ్యాంకుల కన్నా ఎక్కువ సేవాలు అందిస్తారని వీళ్లకు న్యాయం చేయాలి అని అంతేకాక వీరికి పని భారం 8గంటల పైన ఉందని పని భారం తగ్గించాలని టిడిపి ప్రభుత్వంలో సామాన్య ప్రజలకు యాక్సిడెంట్ డెత్ గాని, పాముకాటుకు చనిపోతే ఐదు లక్షల ఇన్సూరెన్స్ ఇచ్చే వారిని తపాలా సిబ్బంది 5లక్షలు ఇన్సూరెన్స్ అడిగితే ఇవ్వకపోవడం బాధాకరమన్నారు తపాలా సిబ్బంది 30, 40సంవత్సరాలు పని చేస్తే రిటైర్డ్ అయితే 1.5 లక్ష ఇవ్వడం ఎంతో బాధాకరమని సెంట్రల్ ఉద్యోగస్తులకు జీతాలు ఎక్కువ వస్తాయనేది అపోహ మాత్రమే అన్నారు. మా నాయకుడు టిడిపి ఎమ్మెల్యే కేశవ మీ డిమాండ్లు పై పోరాడుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ప్రసాద్, జిల్లా నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, సర్పంచ్ రామ్మోహన్, జనసేన కన్వీనర్ సుధీర్, తపాల సిబ్బంది ఉమ్ల నాయక్, జయరాములు, శివ నంద, గాయత్రీ, శారదమ్మ, శ్వేత, కార్తీక్, ఆనంద్, రఫీ, మస్కాన్ వల్లి, వన్నూరు స్వామి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## నేడు హాస్టల్ వార్డెన్ల సమావేశం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:అనంతపురం జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ ,బీసీ హాస్టల్స్ వార్డెన్ లతో గురువారం నగరంలోని సిపిఓ ఆఫీస్‌లో ఉదయం 11 గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్లు సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదోతరగతి పరీక్షలు, సీజనల్ వ్యాధులు, వచ్చే ఏడాది అడ్మిషన్లు , ఇతర అన్ని అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ఎస్సీ,ఎస్టీ,బీసీ హాస్టల్ వార్డెన్లు అందరూ తప్పకుండా హాజరుకావాలని కోరారు.

## సర్వజన ఆస్పత్రిలో రోగులకు అన్నదానం



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : దివంగత మహానేత, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర మరణించి 7000 రోజుల పూర్తయిన సందర్భంగా అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో టిడిపి ఆత్మకూరు మండల ఇన్‌చార్జ్ ధర్మవరపు బాలాజీ ఆధ్వర్యంలో వందలాది మంది రోగులకు ఆన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉంటూ పెత్తందారుల విధానాలకు వ్యతిరేకంగా పరిటాల రవీంద్ర పోరాడారన్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. పరిటాల రవీంద్ర మరణించినా ఆయన ఆశయాలను భార్య పరిటాల సునీతమ్మ, కుమారుడు పరిటాల శ్రీరామ్ ముందుకు తీసుకెళ్లుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఆత్మకూరు మండల కన్వీనర్ శ్రీనివాసులు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి పరశురామ్, ఆత్మకూరు మండలం హిందూపురం పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి వడిత్యా కుళ్లాయి, ఆత్మకూరు మండల మహిళా అధ్యక్షులు పద్మావతి ఈడిగ ఈశ్వరయ్య, రామగిరి మండల ప్రధాన కార్యదర్శి మారుతీ తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు అందుకున్న వక్ఫ్‌బోర్డ్ చైర్మన్



కదిరి, మేజర్ న్యూస్ : హర్ దిల్ మే వైయస్సార్ హమ్ సబ్ జగన్ కే సాత్ ప్రోగ్రాం విజయవంతమైన సందర్భంగా విజయ వాడలో సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మే రకు ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి చేతుల మీద అవార్డును శ్రీ సత్య సాయి జిల్లా వక్ఫ్ బోర్డ్ అందుకోవడం జరిగింది.

## ఘనంగా దాసరి వెంకటరమణ జన్మదిన వేడుకలు



శింగనమల మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోనీ శ్రీ రామాలయం గుడి దగ్గర నాలగుడ్డం గ్రామం దాసరి వెంకటరమణ పుట్టినరోజు సందర్భంగా గురుగుంట్ల గ్రామానికి చెందిన ఉపేంద్ర కుటుంబానికి 30,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి తను పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి దండు యువ సైన్యం, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 15న ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల సమావేశం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల ప్రకారం ఈనెల 15న అనంతపురము నగరంలోని ఉపాధ్యాయ భవన్‌లో ఎమ్మార్పీఎస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కమిటి చైర్మన్ బీసీఆర్ దాస్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నూతన కమిటి 17 మంది సభ్యులతో ఎన్నుకుంటామని తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నాయకులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆ తరువాత మండల, గ్రామ స్థాయిలలో కూడా చురుగ్గా పనిచేసేవారితో కలసి కమిటిలు వేయనున్నట్లు దాస్ తెలిపారు.

## పనివేళల్లో మాత్రమే అనంత సంకల్పం అమలు చేయాలి -ఎస్టీయూ

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : పదవ తరగతి విద్యార్థుల కోసం విద్యాశాఖ చేపడుతున్న వంద రోజుల అనంత సంకల్పం కార్యక్రమాన్ని జనవరి నుండి పనివేళల్లో మాత్రమే అమలు చేయాలని ఏడి కృష్ణయ్య, పరీక్షల విభాగం కమిషనర్ గోవిందు నాయక్‌కు ఎస్టీయూ నాయకులు బుధవారం వినతిపత్రం అందచేశారు. నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఇప్పటికే మానసిక ఒత్తిడిలో ఉన్నారని, ప్రభుత్వ సెలవు రోజులైన రెండశనివారం, ఆదివారాల్లో అనంత సంకల్పం అమలు చేయలని ఉత్తర్వుల్లో పేర్కొనడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.సూర్యుడు, ఎన్, రమణారెడ్డి, రాష్ట్ర అదనపు కార్యదర్శి చంద్రశేఖర్, రాష్ట్ర సబ్‌కమిటి సభ్యులు ఎస్.రామాంజినేయులు, ఏఐఎస్టీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ జి.సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీల నిరవధిక సమ్మెకు జనసేన మద్దతు..

### – సమస్యలను పరిష్కరించాలని డిమాండ్

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం అనంతపురము జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీలు బుధవారం నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సమ్మెకు జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురము అర్బన్ ఇంచార్జ్ టీ.సీ.వరుణ్, రాయలసీమ ప్రాంతీయ మహిళా కో ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత, జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి, నగర అధ్యక్షులు పొదిలిబాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్యలు సంఘీభావం తెలిపారు. వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యుటి ఇవ్వాలని, గత ఆరు నెలల నుండి పెండింగ్లో పెట్టిన సెంటర్ అద్దెలు, టిఏ బిల్లులు తక్షణం చెల్లించాలని, ఆయాల ప్రమోషన్లకు వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచి, రాజకీయ జోక్యాన్ని నివారించాలని, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించి వేతనాలు, ప్రమోషన్లు కల్పించాలని, ఫేస్ రికగ్నైజేషన్ యాప్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోజనసేన జిల్లా ప్రధాన కార్యదర్శిలు పత్తి చంద్రశేఖర్,కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శులు కిరణ్ కుమార్, ఆవుకు విజయకుమార్, ముప్పూరు కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంకటేష్, చక్రపాణి, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ పోటీల్లో పాల్గొనబోయే విద్యార్థినికి ఆర్థిక సాయం..



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఈనెల 16 నుంచి 20 వరకు జరగనున్న జాతీయస్థాయి జూనియర్ బాలికల హ్యాండ్‌బాల్ పోటిలకు అనంతపురము జిల్లాకు చెందిన విద్యార్థిని టి.శారద ఎంపికైంది. విషయం తెలుసుకున్న ముక్కోటి అంబిక సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దంపెట్ల శివ విద్యార్థిని రవాణా ఖర్చుల కోసం బుధవారం ఆర్థిక సాయం అందించారు. జాతీయ పోటిల్లో మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కో–ఆర్డినేటర్ రామంజి,హ్యాండ్ సెక్రటరీ శివశంకర్, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలి..

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : భవన నిర్మాణ కార్మికులు, ఆటో, లారీ ఆటోడ్రైవర్లు, టైలర్లకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కార్మిక శాఖ ఉప కమిషనర్‌కు టిఎన్‌టీయూసి నాయకులు బుధవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు పోతుల లక్ష్మినరసింహులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుజ్జం నాగభూషణం ,సత్యసాయి జిల్లా అధ్యక్షులు తాడాల నాగభూషణం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి నగర అధ్యక్షుడు పూల బాషా, టైలర్ యూనియన్ అధ్యక్షుడు ముత్యాలు ,భవన నిర్మాణ సంఘం అధ్యక్షుడు మంజుల నారాయణ ,జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు ,బాబయ్య తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి మోడల్ పేపర్లను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్సీ..

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది ప్రచురించే పదవ తరగతి మోడల్ పేపర్లను మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ బుధవారం నగరంలో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ యుటిఎఫ్ విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం మాత్రమే కాకుండా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల శ్రేయస్సును కూడా దృష్టిలో ఉంచుకుని ప్రతి ఏడాది మోడల్ పేపర్ల ప్రచురణ నిర్వహిస్తున్నదన్నారు. విద్యార్థులకు మోడల్ పేపర్ లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప,జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమయ్య, గౌరవాధ్యక్షులు రమణయ్య,ఆడిట్ కమిటీ కన్వీనర్ సుబ్బరాయుడు, సీనియర్ నాయకులు మహమ్మద్ జిలాన్,నాగేంద్ర వివిధ మండలాల నాయకులు శ్రీనివాసులు, పవన్ కుమార్,గంగాధర్ చంద్రశేఖర్ ,వెంకట్ నాయుడు,మహమ్మద్ గౌస్ రాజ్ కుల్లాయి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలను వేధించడం మానుకోవాలి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీ లను ప్రభుత్వం ఉద్దేశ్య పూర్వకంగా వేధించడం మానుకోవాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ బుధవారం ఒకప్రకటనలో డిమాండ్ చేశారు. కనీస వేతనం 26000, సుప్రీం కోర్టు తీర్పు మేరకు గ్రాట్యుటీ, ఐసిడిఎస్ కు బడ్జెట్ ఎక్కువ కేటాయించడం, ట్రావెలింగ్ అల వెన్సు, లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు పంపిణీ చేయడం వంటి న్యాయమైన సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలన్నారు. శాంతియుతంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ లను సమ్మె విరమించకుంటే చర్యలు తీసుంటామని భయభ్రాంతులకు గురించేయడం సరైనది కాదని అన్నారు.

## జెఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల టీచింగ్ అసోసియేషన్ నూతనకమిటి ఎన్నిక

**అనంతపురము బ్యూరో మేజర్ న్యూస్ :** జెఎన్‌టీయూ అనంతపుర ము విశ్వవిద్యాలయం ఉపకులపతి కార్యాలయంలో బుధవారం అనంతపురం జే.యన్.టి.యు. ఇంజనీరింగ్ కళాశాల నూతన టీచింగ్ అసోసియేషన్ ఏకగ్రీవంగా బుధవారం ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని ఉపకులపతి ఆచార్య జి. రంగజనార్ధన, రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్,కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యస్. వి. సత్యనారాయణ అబినంధించారు. ఈ ఎన్నికలలో నూతన ప్రెసిడెంట్‌గా డాక్టర్ టి. నారాయణ రెడ్డి ,వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కే. జయలక్ష్మి, సెక్రటరీ గా డాక్టర్ యస్. శారద ,జాయంట్ సెక్రటరీగా డాక్టర్ ఎ.పీ.శివ కుమార్, ట్రెజరర్‌గా డాక్టర్ డి. విష్ణు వర్ధన్ ఎన్నికయ్యారు. ఈ ప్రక్రియకు ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఇ. అరుణ కాంతి పాల్గొన్నారు.



# ఎన్నికలు సమీపిస్తున్నాయి..

**– అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలి..**

**– పెండింగ్ కేసులను త్వరత గతిన పూర్తి చేయండి..ఎస్పీ**



బుక్కపట్నం మేజర్ న్యూస్ : ఎన్నికల సమీపిస్తున్న వేళ గ్రామాలలో మహిళ పోలీసులే కీలకంగా ఉండాలని ఎప్పటి కప్పుడు గ్రామాలలో సమస్యలను, సమాచా రాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావా లనీ జిల్లా ఎస్పీ శ్రీ ఎస్వీ మాధవ్ రెడ్డి తెలియజేశారు.బుక్కపట్నం పోలీస్ స్టేషన్ ను బుధవారం వార్షిక తనిఖీ లో భాగంగా రికార్డులను పరిశీలించారు. సిబ్బంది పనితీరు రికార్డులు కేసులు పురోగతిపై ఎస్పీ సంతృప్తి వ్యక్తం చేశారు. సిఐ రాగిరి రామయ్య, ఎస్సై నర్సింహుడు, పోలీస్ సిబ్బంది పనితీరు కేసుల పురోగతిపై ఎస్పీ అభినందించారు. స్టేషన్ ఆవరణాన్ని , స్టేషన్ లోని రిసెప్షన్, లాకప్, కంప్యూటర్ గది, రైటర్ గది పరిశీలించారు. స్టేషన్ ఆవరణలో పచ్చదనం పెంపొందించాలని, ఆహ్లాదకరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోలీసు స్టేషనులో నిర్వహించే పలు రికార్డులు పరిశీలించి... నమోదైన కేసులపై ఆరా తీశారు. మహిళా పోలీసులు గ్రామాలలో సమాచారాన్ని అందించడంలో కీలకంగా ఉండాలని తనకు గ్రామాలకు వెళ్లి , మహిళల తో మమేకమై వారి సమస్యలను తెలుసుకోవాలని, సైబర్ నేరాలు, దిశా యాప్ వంటి వాటిపై అవగాహన కల్పించాలన్నారు. అంతేగాక ఎప్పటికప్పుడు గ్రామాలలో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తున్న వారి వివరాలను వెంటనే అధికారులకు దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రతి పోలీస్ సిబ్బంది సమర్థవంగా విధులు పనితీరును మెరుగుపరుచుకోవాలని ఎస్పీ ఆదేశించారు. ఎస్పీ తో పాటు పుట్టపర్తి డిఎస్పి వాసుదేవన్ సిఐలు రాగిరి రామయ్య రాజేంద్రనాథ్ యాదవ్ ఎస్ఐ నరసింహుడు ఏఎస్ఐ రమణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శతాధిక వృద్ధురాలిని పరామర్శించిన పల్లె..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: ఓబుల దేవర చెరువు మండలంలోని ఉంట్ల వారి పల్లి కి చెందిన శతాధిక వృద్ధురాలను మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శిం చారు. 109 సంవత్సరాలు కల లక్ష్మవ ్మ రెండు రోజుల క్రితం ఇంటి వద్ద ప్రమాదానికి గురై కాలు విరగడంతో చికిత్స నిమిత్తం సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి వచ్చారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధురాలు లక్ష్మమ్మను బుధవారం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా పల్లె రఘు నాథ్ రెడ్డి 19 సంవత్సరాల వయసు కలిగిన లక్ష్మమ్మతో కాసేపు మాట్లాడారు. వృద్ధురాలు లక్ష్మమ్మకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన వైద్యులకు సూచించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు.

# ముఖ్యమంత్రి జగనన్నకు రుణపడి ఉంటా

**– మహిళ విభాగం రాష్ట్ర కార్యదర్శి దేశాయి భారతి**



అమడగూరు, మేజర్ న్యూస్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శిగా అమడగూరు మండ ల తుమ్మల గ్రామానికి చెందిన దేశాయి సుదర్శన్ రెడ్డి సతీ మణి దేశాయి భారతిని బుధవారం అధికారికంగా వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటిం చడంతో మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు దేశాయి భారతిని అభినందించారు. ఈ సందర్భంగా నూతన మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికైన దేశాయి భారతి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి కి, పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.నాపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను అప్పగించిన పదవికి ఎంతో బాధ్యతగా పనిచేసి రాష్ట్రంలో మహిళా సమస్యలు కోసం పని చేస్తాన న్నారు. మహిళలంతా 2024లో మళ్లీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

# 35 వార్డులో జగన్ ఎందుకు కావాలి..

తాడిపత్రి మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ లో వచ్చే ఏడాది జరుగునున్నఅసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ప్రతిష్టాత్మకంగా ఆంధ్రప్రదేశ్ కి జగన్ ఏ ఎందుకు కావాలి మరో ప్రచార కార్యక్రమాన్ని చేపట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత స్థాయిలో భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా పట్టణంలోని 35 వ వార్డులో ఆంధ్ర ప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాడపత్రి టౌన్ ప్రెసిడెంట్ జావీదు,బాబా ,35వ వార్డు ఇన్చార్జ్ బి నాగభూషణం,వార్డ్ కౌన్సిలర్ బి. రాఘవేంద్ర ప్రసాద్ ,వైఎస్ఆర్సిపి నాయకులు రాజారెడ్డి, జాకీర్, మాధవరెడ్డి, వెంకట్రాంరెడ్డి, సచివాలయ సిబ్బంది, మున్సిపాలిటీ సిబ్బంది, వాలంటీర్లు, 35 వ వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వైఎస్ఆ ర్సిపి జెండా ఆవిష్కరించి కార్యక్రమం జయప్రదం చేశారు.



# వర్షాధార సాగు పంటలను పరిశీలించిన కరువు బృందం

**– రైతాంగని ఆదుకోవాలని ఎమ్మెల్యే , టిడిపి ,బిజెపి నేతల వినతి**



**మడకశిర మేజర్ న్యూస్ :** వర్షాధార సాగు పంటలైన కంది ,వేరుశనగ పంటలను కరువు బృందం సభ్యులు బుధవారం పరిశీలించారు. కేంద్ర కరువు బృందం సభ్యులు సెంట్రల్ వాటర్ కమీషన్ డైరెక్టర్ దేవేంద్రరావు, ఎం ఎం సి ఎఫ్ సి అసిస్టెంట్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్, ప్రాంతీయ పశు గ్రాసభివృద్ధి సంస్థ అంజు బసేరా లు పర్యటించి పరిశీలించారు. గత ఖరీఫ్ లో రైతులు అరకొరగా కురిసిన వర్షాని కి వేరుశనగ, మొక్కజొన్న, కంది తదితర పంటలను సాగు చేశారు. అయితే పంటలు సాగు చేసిన తర్వాత వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడంతో పూర్తిస్థాయిలో దెబ్బతిని రైతులకు పెట్టుబడి కూడా దక్కలేని పరిస్థితి ఏర్పడింది . ఈ నేపథ్యంలో కరువు బృందం పర్యటించి రైతులతో ముఖా ముఖి చర్చించి జరిగిన నష్టాల వివరాలను అడిగి తెలుసుకున్నారు . మడకశిర మండలం బుల్లసముద్రంలో లక్ష్మీదేవి పొలంలో కంది పంట సాగును, హరే సముద్రం గ్రామపంచాయతీలో వెంకోబప్ప పొలంలో కంది వేరుశనగ పంటను పరిశీలించారు .ఈ సందర్భంగా మహిళా రైతు లక్ష్మీదేవితో కరువు బృందం సభ్యులు పంట సాగు విషయంపై అడగగా రెండు ఎకరాలు సాగు చేయడానికి తనకు 60 వేల రూపాయలు ఖర్చు వచ్చిందని మీరే ఆదుకోవాలని కరువు బృందా సభ్యుల ను చేతులెత్తి వేడుకొంది . వ్యవసాయ అధికారి తిమ్మప్ప కరువు బృందం కు మండలంలో సాగుచేసిన వివరాలు తెలియజేసి ముఖ్యంగా పంట సాగు చేసినప్పుడు అర కొర వర్షం పడడమే కాకుండా ఆగస్టు నెలలో కేవలం మూడు సెంటీమీటర్ల వర్షపాతం నమోదయిం దని సెప్టెంబర్ మాసం పూర్తిగా వర్షం పడలేదని పంట ఎదుగుదల సమయంలో వర్షం పూర్తిగా 60 రోజులు పడకపోవడంతో పంట మొత్తం దెబ్బతినడమే కాకుండా పశుగ్రాసం కూడా దక్కని పరిస్థితి ఏర్పడిందని ఆయన వివరించారు. ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి మాట్లాడుతూ మడకశిర ప్రాంతం లో వర్షాధార పంటలపై ఆధారపడి ఉన్నారని ఈ ఏడు పూర్తిగా వర్షాభావం వల్ల నష్టపోయారని వారిని ఆదుకోవాలని ఆయన కోరారు . అదేవిధంగా మరో ప్రక్క రైతులు మల్బరీపై ఆధారపడ్డారని మల్బరీ రైతులకు షెడ్లను చంద్రికలను సబ్సిడీపై అందజేయాలని కోరారు .ఉపాధి హామీ పథకంలో ప్రస్తుతం 100 రోజులే పని కల్పిస్తున్నారని దాన్ని 150 రోజులకు పెంచాలని కరువు బృందాన్ని కోరుతూ వినతిపత్రాన్ని ఆయనఅందజేశారు .అదేవిధంగా మరికొద్ది మంది రైతులు మడకశిర ప్రాంతంలో అటవీ ప్రాంతం అధికంగా ఉండడంతో అటవీ వన్యప్రాణులు పొలాల్లో సంచరిస్తూ పంటను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని కావున సబ్సిడీతో ముళ్ళకంచ రక్షణా వేసుకోవడానికి సరఫరా చేయాలని కోరారు.అదేవిధంగా బిజెపి నేతలు చంద్రశేఖర్ తదితరులు రైతాంగాన్ని ఆదుకోవాలని వినతి పత్రాన్ని అందజేశారు . కదిరేపల్లి వద్ద టీడీపీ నేతలు శ్రీనివాసమూర్తి ,మనోహర్ , లక్ష్మీనారాయణ , రవి , తదితరులు కరువు బృందం సభ్యులను కలిసి ఈ ప్రాంతంలో నెలకొన్న కరువు పరిస్థితు లను వారికి వివరించారు. రైతాంగాన్ని వెంటనే ఆదుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్తీక్, జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు, పశు సంవర్ధక శాఖ ఏడి శుభ దాస్,స్థానిక తాసిల్దారుముర్షావలి ,వ్యవసాయ శాఖ ఏడి కృష్ణ మీనన్,సిరికల్చర్ ఏడి,రాజు, వెటర్నరీ ఎడి అమరేంద్ర రెడ్డి , గ్రామీణ నీటిపారుదల, డ్వామా అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి..

**– మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి..**

**పుట్టపర్తి.మేజర్ న్యూస్:** అంగన్వాడి కార్యకర్తలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, డిఏ తో పాటు ఇతర అలవెన్సులు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. తమ డిమాండ్ల సాధన కోసం పుట్టపర్తి,,కొత్తచెరువు, బుక్కపట్నం మండలాలకు చెందిన అంగన్వాడీ టీచర్లు జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట రెండవ రోజు ధర్నా నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి వెంకటేష్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆందోళనకు మద్దతు ఇచ్చిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వానికి అంగన్వాడీ సమస్యల పరిష్కారానికి సమయం కుదరలేదని, అంగన్వాడీల న్యాయమైన కోరికలైన కనీస వేతనం 26 వేలతో పాటు, సామాజిక భద్రత సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు సంక్షేమ పథకాల అమలు చేస్తామంటూ సర్కులర్ ఇచ్చారు కానీ అవి ఆచరణకు నోచుకోలేదన్నారు. రాష్ట్రంలో అంగన్వాడీ మరియు డ్వాక్రా వ్యవస్థలను తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు తీసుకువచ్చారని, మహిళల అభ్యున్నత కోసం పాటుపడి న చంద్రబాబు నాయుడు గుర్తుంచుకోవాలన్నారు.



అంగన్వాడీల నిరసనకు మద్దతు తెలిపిన పల్లె రఘునాథ్ రెడ్డి

# అంగన్వాడి కార్యకర్తల సమ్మె

**– మద్దతు తెలిపిన కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున**



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణం లో అంగ న్వాడీ కార్యకర్త లు, సహాయ కులు నిరవధిక సమ్మె 2వ రోజు చేపట్టారు. అంగన్వాడీల కనీస వేతనం రూ. 26 వేల రూపా యలు ఇచ్చి జగన్మోహన్ రెడ్డి పాద యాత్రలో ఇచ్చిన హామీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అంగ న్వాడి సమ్మెలో మద్దతుగా కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి వారిని ఆదుకోవాలని 30 వార్డ్ కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున డిమాండ్? చేశారు.ఎం.ఆర్. ఓ ఆఫీస్ ఎదురుగా ఆందోళన చేస్తున్న అంగన్వాడీలకు ఆయన మద్దతు తెలిపారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల లో అంగన్వాడి వర్కర్లపై రాజకీయ ఒత్తిడి చాలా ఉందని అలాంటి రాజకీయ ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా వాళ్ళ యొక్క విధుల ఆటంకం జరగకుండా స్వేచ్ఛ ఇవ్వాలని కోరుకున్నట్లు తెలిపారు.

# ఉపాధి ఉద్యోగ భద్రత కల్పించాలి

నల్లచెరువు, మేజర్ న్యూస్ :

ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం గ్రామీణ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ రామకృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఫీల్డ్ అసిస్టెం ట్లకు కనీస వేతనం నెలకు 26,000 ఇవ్వాలని, మండేస్ విధానం రద్దు చేయాలని, ఎఫ్ టి ఈ అమలు చేయాలని, ప్రమోషన్లు మంజూరు చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలలో కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఫీల్డ్ అసిస్టెంట్లు రవికుమార్ రెడ్డి, బాలాజీ,రమణ, శీన, మధు, తిరుపాల్ నాయక్,రాజు గుర్రప్ప, వేమనారాయణ, ఆరిఫ్, రామ్మోహన్, అంజి తదితరులు ఉన్నారు.



## రెండవ రోజు గ్రామీణ తపాలా శాఖ ఉద్యోగుల సమ్మె

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : గ్రామీణ తపాలా ఉద్యోగ శాఖ లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని రెండవ రోజు కొనసాగిన సమ్మెలో ఆ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు. బుధవారం పట్టణంలోని తపాలా కార్యాలయం ముందు ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సివిల్ సర్వెంట్ హోదా వెంటనే ఇవ్వాలని, ఎనిమిది గంటల పని భారం మాత్రమే కల్పించాలని, ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ కింద ఐదు లక్షలకు పెంచాలని, గ్రాజిటీ 5 లక్షలు పెంచాలని, గ్రామీణ తపాలా ఉద్యోగుల కుటుంబాలకు వైద్య సౌకర్యం కల్పించాలని కమలేష్ చంద్ర కమిటీ సిఫారసులు చేసిన వాటిని అమలు చేయాలని, ఏడవ వేతన కమిటీలో అమలు కాని అన్ని అంశాలను వెంటనే అమలు చేయాలని, జిడిఎస్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అన్ని వేధింపులను ఆపివేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు నిరవధిక సమ్మె కొనసాగుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అల్లా బకాష్, ప్రసాద్, మౌలాలి, భారతి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ షాపుల్లో నరేంద్ర మోడీ చిత్ర పటం ఏర్పాటు చేయాలి : బిజెపి



తాడిపత్రి,మేజర్ న్యూస్ : పట్టణంలో రేషన్ షాపులలో నరేంద్ర మోడీ చిత్రపటం ఏర్పాటు చేయాలని బిజెపి నాయకులు బుధవారం డిమాండ్ చేశారు. పట్టణంలో రేషన్ షాపులలో తనిఖీ చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కరోనా కాలం నుండి మరొక్క ఐదు సంవత్సరాలు దేశంలో ఉన్నటువంటి పేద ప్రజలు ఆర్దికంగా ఇబ్బందులు పడుతున్నారని, దేశంలో ఉన్నటువంటి 80 కోట్ల రేషన్ లబ్ధిదారులకు ఉచితంగా రేషన్ బియ్యం మరియు ఆహార ధాన్యాలు ఉచితంగా ఇవ్వాలని 2 లక్షల కోట్ల రూపాయలతో గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ప్రవేశ పెట్టి ఉచితంగా రేషన్ బియ్యం ఇవ్వడం జరుగుతుందని ప్రజలకు వివరించారు.అందులో భాగంగా మన రాష్ట్రం లో పేద బడుగు బలహీనర్గాల రేషన్ లబ్ది దారులకు ఉచిత బియ్యం ఇవ్వటం జరుగుతుంది. కానీ రేషన్ షాపుల్లో మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్ర పటం పెట్టకపోవడం చాలా దారుణం అని, వెంటనే రేషన్ షాపుల్లో మోడీ చిత్ర పటం ఉంచాలని భారతీయ జనతాపార్టీ తాడిపత్రి పట్టణ శాఖ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ తాడిపత్రి పట్టణ అధ్యక్షులు మైదుకూరు ఆంజనేయులు ,జిల్లా కార్యవర్గ సభ్యులు సంజీవరెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మండల కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బాలకంబగిరి , అల్లా బకాష్ పాల్గొన్నారు..

## అంగన్వాడీ టీచర్ల సమ్మెకు బిజెపి నాయకుల మద్దతు

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి టీచర్ల నిరవదిక సమ్మెలో భాగంగా బుధవారం తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా మండల అంగన్వాడీ టీచర్లు సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జి బిజెపి నాయకులు కొనకొండ్ల రాజేష్, మండల కన్వీనర్ వన్నూరు స్వామి, సీనియర్ నాయకులు మనోహర్ సంఘీభావం తెలిపారు. అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్ల న్యాయమైన డిమాండ్లను తీర్చాలని, అంగన్వాడీలకు చాలీచాలని జీతాలు ఇస్తున్నారని, కానీ జీతాలు పెంచడం లేదని, వీరికి 11,500 జీతాలు మాత్రమే ఇస్తున్నారని, ఉద్యోగ భద్రత కూడా లేదని, 2019లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు తెలంగాణ కన్నా 1000 రూపాయలు ఎక్కువ జీతం పెంచుతామని చెప్పారని కానీ పెంచలేదని, అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనము 26వేల రూపాయలు పెంచాలని, వీరి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే తీర్చాలని బిజెపి నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సత్యవతి, సెక్టర్ లీడర్లు వరలక్ష్మి, రాధా, తిలోత్తమ, మారుతమ్మ, అలివేలమ్మ, ఈశ్వరమ్మ , కరిబసమ్మ, చంద్రకళ, మరియు 62 సెంటర్ల టీచర్లు హెల్పర్లు పాల్గొన్నారు.



### మండల ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులకు

## 'ఆడుదాం ఆంధ్ర' స్పోర్ట్స్ సామగ్రి అందజేత

**డి హిరేహాల్, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం నందు ఎంపిపి కార్యాలయంలో ఆడుదాం ఆంధ్ర స్పోర్ట్స్ క్రీడా సామగ్రిలను మండల ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులకు మండల ఎంపిపి సలహాదారు పవిత్ర వన్నురస్వామి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి సలహాదారు పవిత్ర వన్నురస్వామి మాట్లాడుతూ 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలకు సుమారు మూడు నెలల సమయం ఉండటంతో గ్రామ సచివాలయ స్థాయిలో క్రీడాకారులను గుర్తించి వారు మంచి తర్ఫీదు పొందేలా శాప్ ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తోంది. ఇందులో భాగంగా ఆయా సచివాలయాల పరిధిలో బాలబాలికలకు విడివిడిగా స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. బ్యాడ్మింటన్ రాకెట్లు, రింగ్‌లు, క్రికెట్ కిట్, వాలీబాల్‌లు కిట్లు అందజేశారు. గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంచడానికి, ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగ నిర్వహిస్తుంది అని చెప్పారు. పోటీలకు హాజరయ్యే క్రీడాకారులకు భోజన, వసతి సౌకర్యాలు కల్పించడంతో పాటు టోర్నీ నిర్వహణ, విజేతలకు బహుమతుల పంపిణీ తదితర అంశాలపై కమిటీ సమగ్రంగా అధ్యయనం చేస్తోంది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి భవిష్యత్తులో మంచి శిక్షణ అందించనుంది. తద్వారా వారు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో సత్తా చాటేలా తీర్చిదిద్దనుంది. క్రీడా శక్తిని పెంపొందిస్తాం యువతకు చదువు ఒక్కటే కాదు క్రీడలు కూడా ఉండాలి. అందుకే ప్రభుత్వం 'ఆడుదాం ఆంధ్రా' ద్వారా పెద్ద ఎత్తున క్రీడా శక్తిని పెంపొందిస్తోంది. దాదాపు నెలన్నర రోజుల పాటు ఈ



పోటీలు ఉంటాయి. ఆరోగ్యకర జీవనశైలికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయి. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభ కలిగిన క్రీడాకారులను వెలుగులోకి తీసుకొచ్చేందుకు ఈ క్రీడలు మేలు చేస్తాయి. ఇప్పటికే పాఠశాలల మైదానాలు పాటు పోటీలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు పీఈటీ, పీడీలను నియమించారు, స్థానికంగా క్రీడల్లో గుర్తింపు పొయిుదిన వారి సహాయంతో యువతను పెద్ద ఎత్తున పోటీలకు హాజరయ్యేలా ప్రోత్సహించండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిడిఓ భాస్కర బాబు, మండల వైసిపి బిసి సెల్ అధ్యక్షుడు పులకుర్థి చంద్ర, మండల పాలన ఆధికారి బలరాం, గ్రామ సర్పంచ్లు శ్రీనివాసులు రెడ్డి, లక్ష్మి, సింగాడి మంజు, వన్నురస్వామి, గ్రామ పంచాయితీ సెక్రటరీలు నాగరాజు, రమణ, రామచంద్ర, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్పయాత్ర

తాడిపత్రి మేజర్ న్యూస్ :

తాడపత్రి మండల పరిధిలోని చుక్కలూరు, గంగాదేవి పల్లె గ్రామాల నందు వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు కర్నూలు జిల్లా ఇన్చార్జి జంగం రెడ్డి అంకాల్ రెడ్డి, తాడపత్రి మండల ప్రెసిడెంట్.%ూ%. రాంబాబు మండల సోషల్ మీడియా కన్వీనర్ అమర్నాథ్ బాబు హాజరయ్యారు. ఈ కార్యక్రమం తాడపత్రి మండలాధికారి రంగారావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని అట్టడుగు వర్గాలైన సామాన్య ప్రజలకు సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరేలా ప్రజలను చైతన్యపరిచి వాటి ఉపయోగాలను వివరించి వారిని గొప్ప లక్ష్యం వైపు తీసుకువెళ్లడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి దాదాపు 700 పథకాలకు సంబంధించిన కేంద్ర పథకాలనుప్రజల వద్దకు పంపి ప్రజలను భాగస్వామ్యం చేయడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ యాత్ర దాదాపు 2 లక్షల 70 వేల గ్రామాలలో మోడీ గ్యారెంటీ వాహనం ప్రయాణం చేయడం



జరుగుతుంది అని తెలిపారు.గ్రామీణ ప్రాంతాలలో రైతులు యువత మహిళలు పేదలు వారి సూచనలను పరిగణలోకి తీసుకొని దేశం మరింత అభివృద్ధి వైపు పయానించే విధంగా చేస్తానని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చుక్కలూరు, గంగాదేవి పల్లి గ్రామ సర్పంచులు గ్రామ మహిళలు యువత ప్రజలు వెలుగు సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది బ్యాంకర్స్ హార్టికల్చర్ అగ్రికల్చర్ పోస్టల్ డిపార్ట్మెంట్ మరియు హెచ్.పీ గ్యాస్ అన్ని రకాల శాఖల అధికారులు హాజరు కావడం జరిగింది. గ్రామ సమస్యలను ఎంపీడీవో సమక్షంలో పరిష్కారం చేయడం జరిగింది.

## తప్పుల తడకగా ఉన్న ఓటర్ లిస్టును సరి చేయాలి

### - సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ దేవర గుడి జగదీష్ డిమాండ్..

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం ఓటర్ లిస్టులో అవకతవకులు చోటుచేసుకున్నాయని, తప్పులు తడకగా ఉన్నదని, దీనిని తక్షణమే విచారణ జరిపి సక్రమమైన ఓటర్ లిస్టు తయారు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గుంతకల్లు ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గోవిందు, నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, నియోజకవర్గ సహాయ కార్యదర్శి బి మహేష్, పట్టణ కార్యదర్శి గోపీనాథ్, సహాయ కార్యదర్శి గౌస్, విద్యార్థి యువజన సంఘాల నాయకులు, పట్టణ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి జగదీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అధికార పార్టీ జోక్యంతో ప్రతిపక్షాల ఓట్లు తొలగించినారని ఆరోపణ చేస్తూ ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో స్వయంగా కేంద్ర ఎన్నికల సంఘం జోక్యం చేసుకొని అనంతపురం జిల్లాలో జిల్లా స్థాయి అధికారులైన ఇద్దరు సీఈఓలను సస్పెండ్ చేయడం జరిగింది. ఈ నేపథ్యంలోనే జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో ఓటర్ లిస్టులు సక్రమంగా అందిస్తారని ఆశించామని జగదీష్ పేర్కొన్నారు. కానీ



గుంతకల్లు నియోజకవర్గం ఓటర్ లిస్టు పరిశీలిస్తే, ఒక గుంతకల్లు పట్టణంలోని డబుల్, డబుల్ ఓటర్లు, మరణించిన వారు, పట్టణం వదిలి పోయినవారు, ఓట్లు సుమారు 20 నుండి 25 వేలు ఓట్లు కనిపిస్తున్నాయని, ఇక నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 50వేలు ఓట్లు ఇలాంటివి దర్శనమిస్తున్నాయని జగదీష్ తెలిపారు. ప్రజలను రాజకీయ పార్టీలను గందరగోళానికి గురి చేసే విధంగా ఓటర్ లిస్ట్ ఉంది. అందువల్ల దీనిపైన రాష్ట్ర ఎన్నికల కమిషన్కు కూడా ఫిర్యాదు చేస్తామని జగదీష్ తెలిపారు. గుంతకల్లు ఆర్డీవో, తహశీల్దార్ కార్యాలయం నుంచి బయటకు వచ్చి సిపిఐ నాయకులతో మెమోరాండం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు సురేష్, ఈశ్వరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కే దేవేంద్ర, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి పిసి కుల్లాయప్ప, ప్రజానాట్యమండలి పట్టణ అధ్యక్ష కార్యదర్శిలు ప్రసాద్, పుల్లయ్య, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు వినోద్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ మెంబర్ వేణు, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వంశి, నందు, రైతు సంఘం నియోజకవర్గ నాయకులు ఉమర్ భాష, సిపిఐ నాయకులు నూర్ భాషా, పాత గుంతకల్లు హమాలీలు, మిల్లు హమాలీలు పాల్గొనడం జరిగింది.